SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.

అంబేశ్వరఆయుర్వేదఫార్మసీ (రజిష్టర్)
సప్తధాతురసాయనం
రక్తవృద్ధిబలము చేకూర్చుదివ్యమూలికా ఫలరసాయనం
కళ్లాగునకునడివాయిడి
హెడాఫీస్ మారుపేరు. ప.గో. జిల్లా
పరిణామశూలహర
పరిణామశూలలకు దివ్యౌషధము
250 సంవత్సరాల ఆయుర్వేద వైద్యపద్ధతులు బలపరచును

ఆంధ్రపత్రిక

302134

Regd. No H. 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52, సంచిక 258

కవిరాజీయన్ యస్.సేన్ & కంపెనీ
కలకత్తా
కమ్రూం కల్పరసాయన
కవిరాజీయన్ యస్.సేన్ & కంపెనీ కలకత్తా-1
ఆక్సిట్రేడ్ పబ్లిసిటీస్ విజయవాడ-1

విజయవాడ, సోమవారం 20-12-1965 THE ANDHRA PATRIKA MORNING * * 4 పుటలు : 8 పైసలు

వియెత్‌లో ప్రాథమిక స్వత్వాలు, హక్కులు పునరుద్ధరణకు సమితి విజ్ఞప్తి

లక్ష్యసాధనకు అనుపగు చర్యలు గైకొనాలని సభ్య దేశాలకు అభ్యర్థన

టిబెట్ ప్రజలకు "మానవహక్కులను ప్రాథమిక స్వత్వాలను" పునరుద్ధరించవలసిందిగా కమ్యూనిస్టు చైనాను సమితి సర్వ ప్రతినిధిసభ కోరింది.

సమితి సర్వసభ్య సమావేశంలో భారత ప్రతినిధివర్గ సభ్యుడుగా పాల్గొన్న డాక్టర్ జకేరియా నేటి ఉదయం న్యూయార్క్ నుంచి ఇక్కడికి వచ్చి, విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ పైవిధంగా అన్నారు.

శ్రీ నెహ్రూ అనంతరం, భారత్‌ను గురించి వివిధ దేశాలవారికి ఒకవిధమైన నమ్మకాన్ని ప్రధాని శ్రీ శాస్త్రి కలిగించారని, ఇది చాలా గొప్ప విషయం అని కూడా డాక్టర్ జకేరియా అన్నారు. సమితిలో వివిధ సమస్యలపై భారత్ ప్రతినిధివర్గం ధైర్యంగాను, చొరవతోను, గట్టిగాను అనుసరించిన వైఖరివల్ల భారత్‌పట్ల అంత తేలికగా త్రోసివేయడానికి వీలులేదన్నభావం ఇతర దేశాలవారికి కలిగిందని చెప్పారు.

"ఇతరులు మనను గురించి ఏమి అంటున్నారనే ఆందోళన చెందక, మనకు మనం దేశాన్ని ఎలా పటిష్ఠం చేసుకోవాలం అనే దానిపై శ్రద్ధచూపడం ఆవశ్యకం అనే నమ్మకంతో" తాను సమితినుంచి తిరిగివచ్చినట్టు డాక్టర్ జకేరియా వివరించారు.

టిబెట్ ప్రజలకు "మానవహక్కులను ప్రాథమిక స్వత్వాలను" పునరుద్ధరించవలసిందిగా కమ్యూనిస్టు చైనాను సమితి సర్వ ప్రతినిధిసభ కోరింది.

టిబెట్‌లో ప్రాథమిక స్వత్వాలు, హక్కులు పునరుద్ధరణకు సమితి విజ్ఞప్తి

టిబెట్ పరిస్థితులపట్ల తీవ్ర ఆందోళన వ్యక్తపరుస్తూ, సర్వప్రతినిధి సభ నిన్న రాత్రి తీర్మానానికి అనుకూలంగా 43 వోట్లు, ప్రతికూలంగా 26 వోట్లు వచ్చినవి. 22 దేశాలు వోటు చేయలేదు.

కమ్యూనిస్టు దేశాలు తీర్మానాన్ని వ్యతిరేకించాయి.

ఎత్‌సెల్వాడార్, బెల్జియం, మలేసియా, మాల్టా, నికరాగువా, ఫిలిప్పైన్స్, థాయ్‌లాండ్ సమిష్టిగా ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి.

కమ్యూనిస్టు చైనాను పేర్కొనకుండా ఆ తీర్మానం ఇలా వివరించింది : "టిబెట్ ప్రజల మానవ హక్కులు, ప్రాథమిక స్వత్వాల ఉల్లంఘన, ఆ దేశ ప్రత్యేక సంస్కృతి, మతాచారాలు అణచివేత, అంతర్జాతీయ ఉల్లేఖనాలు హెచ్చిస్తుందని, వివిధ దేశాల మధ్య వైరాన్ని కల్పిస్తుందని, సభ భావిస్తున్నది.

ఈ తీర్మానం సూచించిన లక్ష్యాల సాధనకు అవసరమైన చర్యలన్నిటినీ గైకొనవలసిందిగా సభ్యరాజ్యాలు అన్నిటికి విజ్ఞప్తి చేసింది. ఆసియా దేశాలు వోటింగులో విభిన్నవైఖరులు వ్యక్తపరిచాయి. 26 దేశాల ప్రతినిధులు వోటింగ్ సమయంలో గైర్‌హాజరైనారు.

భారత్ ఈ తీర్మానానికి అనుకూలంగా వోటు చేయగా, పాకిస్తాన్, చైనా వ్యతిరేకంగా వోటు చేశాయి.

లక్సెంబర్గ్, సింహళం, మాల్ దీవులు, ఫ్రాన్స్ తటస్థంగా ఉన్నాయి.

ఈ తీర్మానం ఉద్ఘాతం 1959, 1961 తీర్మానాలను పునరుద్ఘాటించింది.

ఈ తీర్మానానికి వచ్చిన మెజారిటీ ఇది పరకటి సంఖ్యలోకన్నా చాలా తక్కువ. అదికాక, ఆ తీర్మానంలో స్వయం నిర్ణయ హక్కు ప్రస్తావనను ప్రతిపాదకులు తొలగించిన పిమ్మటనే ఆమోదమైనా వోట్లు లభించాయి.

1959 లో టిబెట్‌పై తీర్మానానికి అనుకూలంగా 45 వోట్లు, వ్యతిరేకంగా 9 వోట్లు వచ్చాయి. 1961 లో తీర్మానానికి 56 వోట్లు అనుకూలంగా లభించాయి. ఈ సంవత్సరం ఈ అంశాన్ని ఎజెండాలో చేర్చటానికి స్వతం అనుకూలంగా 41 వోట్లు లభించాయి. వోటింగ్‌లో పాల్గొనని 45 దేశాలలో అధికభాగం ఆఫ్రికాకు చెందినవి.

తీర్మానంపై తుదివోటింగ్ సమయానికి 25 దేశాల ప్రతినిధులు గైర్‌హాజరైనారు.

టిబెట్ స్థానిక స్వరూపానికి భంగం గమనించకపోవడం, చైనాలో అంతర్భాగమని, అంటుచేత ఇది చైనా ఆంతరంగిక వ్యవహారమని తీర్మానాన్ని వ్యతిరేకించిన దేశాలవారు వాదించారు. సమితితో సబ్యత్వంలేని దేశం గురించిన ప్రస్తావన తగదని, ఈ తీర్మానం ప్రతిపాదన ఉద్దేశం ప్రచ్ఛన్న యుద్ధ ప్రచారమేనని కూడా వారు వాదించారు.

టిబెట్‌లో జరుగుతున్న చర్యలు ప్రజలకు శ్రేయస్కరమేనని, రక్షణలూ భూస్వామ్య వర్గం చేతిలో కీలుబొమ్మగున్న మలేసియా తరపున గిస్, కాంగో (బ్రెజావిల్) మొదలైన దేశాల ప్రతినిధులు వాదించారు.

చర్చను మరిగిస్తూ, ఈ తీర్మానాన్ని కమ్యూనిస్టు చైనా లక్ష్యపెట్టబోదని పేర్కొంటూ, అలాంటి ఇది విశ్వాసాన్ని దృఢపరిచే చర్య అని, టిబెట్ ప్రజల హక్కులపట్ల ప్రపంచం ఆసక్తిని ఉత్సాహపరచటం జరుగుతున్నదని మలేసియా ప్రతినిధి అన్నారు.

మొత్తం విదేశీవారక ద్రవ్యం పొదుపు చేయటానికి లోటుబడ్జెటా, ఎంత కృషిని కొనసాగించాయో ప్రజలకు తెలియచేయాలని శ్రీ చాగ్లా కోరారు.

అజాద్ కాశ్మీర్

తాష్కెంట్‌లో పరిశీలనాంశమని నందా వెల్లడి

బొంబాయి, డిసెంబర్ 19 : తాష్కెంట్‌లో అయూబ్—శాస్త్రి కొనసాగించే చర్చలో కాశ్మీర్‌కు సంబంధించిన సమస్యలలో పరిశీలనకు రాగల అంశం "ఆజాద్—కాశ్మీర్" అనేది మాత్రమేనని దేశీయ వ్యవహారాల మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ఇక్కడ వెల్లడించారు.

స్థానిక కాంగ్రెసు కార్యకర్తల సమావేశములో "దేశాన్ని ఎదుర్కొంటున్న సమస్యలు" అనే అంశంమీద శ్రీ నందా ప్రసంగిస్తూ, కాశ్మీరు భారత్‌లో అంతర్భాగం గనుక, భారత్—పాక్ శిఖరాగ్ర సమావేశములో అది చర్చనీయాంశం కారాదన్నారు. అయితే పాకిస్తాన్ కిందున్న "ఆజాద్—కాశ్మీర్" అనే దాని సంగతి చర్చించుకోవచ్చని వివరించారు.

ఇతర సంగతులు ఎలా ఉన్నప్పటికీ, దేశం నిత్యం జాగరూకతతో ఉండాలని, చైనా—పాకీల బెదరింపులను తట్టుకొనడానికి సిద్ధముగా ఉండాలనికూడా శ్రీ నందా హెచ్చరించారు. ఆత్మశక్తి లభిస్తే తాను కోరుకుంటున్న వర్తక కమ్యూనిజం విస్తరణకు అవరోధంగా ఇప్పుడు మన దేశంలోని శాస్త్రజ్ఞులు కూడా విప్లవాత్మకమైన ఫలితాలను సాధించగలరనే ఆశిస్తున్నామని శ్రీ చాగ్లా అన్నారు.

శాస్త్రీయ పరిశోధనలను విశాలంగా పరిగణించడం అప్పుడు అని, వీటికి ఆర్థిక సహాయం చేయకపోవడంకూడ తప్పే అని శ్రీ చాగ్లా, కేంద్ర శాస్త్రీయ పరిశోధనాసంస్థ డైరెక్టర్ జనరల్ డాక్టర్ హుస్సేన్ జహీర్ ఉభయులూ చెప్పారు. శాస్త్రీయ పరిశోధనపై ఖర్చును తగ్గించరాదని భారతప్రభుత్వం యిటీవల తీసికొన్న నిర్ణయంవల్ల వీరు హర్షం వెలిబుచ్చారు.

పాకిస్తాన్ పరుగన జరుపుతున్న కాల్పుల విరమణ అతిక్రమణలను గురించి శ్రీ చాగ్లా తమ ప్రసంగంలో ప్రస్తావించారు. చైనా ప్రమాదం పొంచ్చి గాపటం గురించి ఆయన చెబుతూ దేశ రక్షణను పటిష్ఠం చేయటానికి శాస్త్రవేత్తలు కృషిచెయటం తమ ప్రథమ కర్తవ్యం అని అన్నారు.

దేశం ప్రమాదంలో ఉన్నప్పుడు మానవత ఉన్నతం, తేదా కనీసం శాస్త్రీయ విజ్ఞానాభివృద్ధిపట్ల ఉత్సాహం పెంపొందుతుందని, గత యుద్ధసమయంలో బ్రిటన్‌లో మాదిరిగా ఇప్పుడు మన దేశంలోని శాస్త్రజ్ఞులు కూడా విప్లవాత్మకమైన ఫలితాలను సాధించగలరనే ఆశిస్తున్నామని శ్రీ చాగ్లా అన్నారు.

శాస్త్రీయ పరిశోధనలను విశాలంగా పరిగణించడం అప్పుడు అని, వీటికి ఆర్థిక సహాయం చేయకపోవడంకూడ తప్పే అని శ్రీ చాగ్లా, కేంద్ర శాస్త్రీయ పరిశోధనాసంస్థ డైరెక్టర్ జనరల్ డాక్టర్ హుస్సేన్ జహీర్ ఉభయులూ చెప్పారు. శాస్త్రీయ పరిశోధనపై ఖర్చును తగ్గించరాదని భారతప్రభుత్వం యిటీవల తీసికొన్న నిర్ణయంవల్ల వీరు హర్షం వెలిబుచ్చారు.

పాకిస్తాన్ పరుగన జరుపుతున్న కాల్పుల విరమణ అతిక్రమణలను గురించి శ్రీ చాగ్లా తమ ప్రసంగంలో ప్రస్తావించారు. చైనా ప్రమాదం పొంచ్చి గాపటం గురించి ఆయన చెబుతూ దేశ రక్షణను పటిష్ఠం చేయటానికి శాస్త్రవేత్తలు కృషిచెయటం తమ ప్రథమ కర్తవ్యం అని అన్నారు.

ఓటింగ్‌లో భారత్ అనుకూలత: నేపాల్, పాకిస్తాన్ వ్యతిరేకత

నేపాల్ రాజు ప్రశంస

పాట్నా, డిసెంబర్ 19 : భారతదేశం, రక్షణ కలిగినదానినాయకులమార్గదర్శకత్వాన సాధించిన అభివృద్ధి తనను ముగ్ధుణ్ణి చేసిందని నేపాల్ రాజు మహేంద్ర నేడిచ్చట చెప్పారు.

దేశ అవసరాలకు విజ్ఞాన వినియోగం

శాస్త్రజ్ఞులకు విద్యామంత్రి చాగ్లా విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబర్ 19 : దేశ రక్షణ కృషికీ, అధికాహారోత్పత్తికి విజ్ఞాన ద్రవ్యాన్ని నిల్వ చేయడానికి సహాయపడేందుకు తమ ప్రతిభను, విజ్ఞానాన్ని క్రోడీకరించాలని శాస్త్రజ్ఞులకు విద్యా శాఖా మంత్రి శ్రీ చాగ్లా నేడు విజ్ఞప్తి చేశారు.

కేంద్ర శాస్త్రీయ పరిశోధనాసంస్థకు చెందిన 27 జాతీయ పరిశోధనాలయాల డైరెక్టర్ల సమావేశంలో మాట్లాడుతూ, శ్రీ చాగ్లా పైవిధంగా అన్నారు.

శాస్త్రజ్ఞుల ఆత్మవిశ్వాసంలో దేశానికి అవసరమైన వస్తువులకు ప్రత్యామ్నాయం వైన వాటిని రూపొందించాలని ఆయన అన్నారు.

హుగ్లీ నదిలో బోటు ప్రమాదం

ఆరుగురు గల్లంతు

కలకత్తా, డిసెంబర్ 19 : హుగ్లీ జిల్లాలో త్రివేణీఘాట్‌లో నిన్న ఒక ఫెర్రీ బోటు మునిగిపోవటం వలన ఆరుగురు స్త్రీలు చనిపోయుంటారని భావిస్తున్నట్లు పోలీసు వర్గాల ద్వారా తెలుస్తున్నది.

తూర్పుపాకిస్తాన్ తుఫానులో 3 వేలమంది జాలర్ల మృతి

కరాచీ, డిసెంబర్ 19 : గత బుధవారంనాడు తూర్పు పాకిస్తాన్ కోస్తా తీరంలో సంభవించిన తుఫానులో కనీసం 3000 మంది జాలర్లు మరణించి ఉంటారని విశ్వసిస్తున్నట్టు విటగాంగ్ జాలర్ల సహకార సంఘం ప్రతినిధి నేడు చెప్పారు.

కోస్తాతీరంలో తుఫాను తాకిడి చవిచూచిన 3500 మంది జాలర్లు 345 బోట్లతో సముద్రంలో ఉన్నారని, ఇంతవరకు 17 బోట్లు మాత్రమే తిరిగి వచ్చినవని ఆ ప్రతినిధి చెప్పారు.

ఇంతవరకు తుఫానులో 478 మంది మరణించినట్టు అధికారయుతంగా తెలియవచ్చింది తూర్పు పాకిస్తాన్ గవర్నర్ అబ్దుల్ మోనమ్‌ఖాన్ చెప్పారు.

కమ్యూనిస్టు దేశాలనుంచి ఆయుధాలకై పాక్ యత్నం

వివిధ రాజధానులకు అధికారులను అయూబ్ పంపుతున్న సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 19 : భారత్‌తో మరోసారి పోరాటానికై టాంకులు, జెట్ ఫైటర్ల వంటి ఆయుధాలకై కమ్యూనిస్టు రాజ్యాలను తిరిగి పాకిస్తాన్ ఒత్తిడి చేస్తున్నట్లుగా పశ్చిమ దేశాల దౌత్య వర్గాల ద్వారా తెలిసింది.

అమెరికా తమ ఆయుధ పరిధులను నిలిపివేసింది, తమవద్ద బొత్తిగా ఆయుధాలే లేవని చెబుతూ ఆయుధ పరాయం ఒప్పందాలను రుద్దుకొనే నిమిత్తం, కమ్యూనిస్టు దేశాలకు అధికార ప్రతినిధులను అయూబ్ ప్రభుత్వం పంపుతున్నట్లు తెలుస్తున్నది.

టర్కీ, ఇరాన్‌లనుంచి పాకిస్తాన్‌కు ఆయుధాల పరవరా కొనసాగుతూనే ఉన్నది. అయితే ఈ దేశాలు తేలికరకం ఆయుధాలు, శత ఘ్నులు, మందుగుండు సామగ్రి మాత్రమే సంపుతున్నాయి.

మిగ్ విమానాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 19 : తమ ఆధీనంలో ఉన్న లడక్ ప్రాంతంలోని చైనీయులు ఇటీవల అరుదైన పర్వత దళాలను తరలించినట్టు విశ్వసనీయంగా తెలియవచ్చింది.

ఒకవంక సిక్కిం, నేపాలలో చైనా, భారత్ సరిహద్దులను కాపాలి జరింగంగా కాస్తూ పీస్తున్నది. ఈ సమయంలోనే లడక్‌లో భారీ ఎత్తున సైన్యాన్ని కేంద్రీకరిస్తున్నది. వీటన్నిటినీబట్టి చైనా కొత్త స్థానిక సాహసానికి సన్నద్ధమవుతున్నట్లు కనిపిస్తున్నదని ఈ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

ఇదిలావుండగా భారత్‌లో తలపడే నిమిత్తము పాకిస్తాన్ ఆధునిక ఆయుధాల కొరకు చైనాపై ఆధారపడే సూచనలు తగ్గముఖం పట్టటంకన్న నానాటికీ అధికమవుతున్నాయి.

చైనా, ఖండాంతర వేధించగల అభివృద్ధి చేసుకొనగల దశకు వచ్చిందని ఇటీవల పారిస్‌లో మొన్న జరిగిన నాటోరాజ్యాలసమావేశంలో అమెరికా రక్షణ కార్యదర్శి శ్రీ మెక్‌నమారా చేసిన హెచ్చరికకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు.

పాకిస్తాన్‌కు చైనానుండే ఇంకా ఆయుధాలు అందుతూనే ఉన్నాయని ఈ వర్గాలు పేర్కొంటున్నాయి.

చైనా తయారుచేసిన మిగ్—19 విమానాలు కొన్ని ఇటీవలే పాకిస్తాన్ చేరాయని, ఆయుధాలు, తుపాకులు, శతఘ్నులు ఇటీవలే ఒక ఫిషర అందాయనీ తెలుస్తున్నది.

బెంగెడిపూర్ : ప్రధాని శ్రీ శాస్త్రి రాంచి నుంచి నేడిక్కడకు విమానంలోవచ్చారు. ప్రధాని శ్రీ శాస్త్రి వెంట టీవోల్ ముఖ్యమంత్రికూడా వచ్చారు.

ఓంబియాకు పెట్రోలు సప్లయి రద్దు

శాంటియాగో, డిసెంబర్ 19 : జాంబియాకు పెట్రోలు ఎగుమతి సప్లయిలను తాత్కాలికంగా నిలుపుచేస్తున్నట్లు రొడీషియా ప్రభుత్వం నేడు ప్రకటించింది. రొడీషియాలోని పెట్రోలు, నూనెల వాడకందారులుకైనకూడా ఆంక్షలు విధించింది.

బ్రిటన్‌తో అల్జీరియా తెగతెంపులు

ఆల్జీర్స్, డిసెంబర్ 19 : బ్రిటన్‌లో దౌత్య సంబంధాలను రద్దుచేసుకోవాలని ఆఫ్రికా రాజ్యాల సమైక్య సంస్థ తీర్మానానికి అనుగుణంగా నిర్ణయించుకున్నట్లు అల్జీరియా విదేశాంగశాఖ నిన్న ప్రకటించింది.

పంచనలో పాక్ చైనాల పోటాపోటీ

రాంచీ సభలో ప్రధాని శాస్త్రి వివరణ

రాంచి, డిసెంబర్ 19 : భారత్‌కు సంఘర్షణతో విశ్వాసంలేదని, అయితే చైనా, పాకిస్తాన్‌లు దురాక్రమణ జరిపితే పరుబలాన్ని బలప్రయోగంతోనే ఎదుర్కొంటామని ప్రధాని శ్రీ శాస్త్రి నేడిక్కడ పునరుద్ఘాటించారు.

రాంచి విమానాశ్రయంవద్ద లక్షమంది పాల్గొన్న బహిరంగ సభలో ప్రసంగిస్తూ, "మన ఆర్థిక వ్యవస్థకు అభివృద్ధి సాధనే మన లక్ష్యం. అయితే దురదృష్టవశాత్తు పొరుగున ఉన్న రెండు దేశాలు మన అభివృద్ధికి అమాయకులుగా ఉన్నవి. అభివృద్ధి కృషినుంచి మన దృష్టి మరల్చాలని ఆ దేశాలు కాంక్షిస్తున్నాయి" అని శ్రీ శాస్త్రి అన్నారు.

"దేశాభివృద్ధిపైకంటే రక్షణపై మనం అధికంగా ఖర్చుపెట్టాలని, అభివృద్ధి సాధనకుంటుపడాలని వారు కాంక్షిస్తున్నారు. చైనా పాకిస్తాన్‌లపట్ల ఏర్పడినమనస్తత్వ్యాన్ని మన ప్రాదేశిక సమగ్రతను రక్షించుకోవటము మన ప్రథమ కర్తవ్యం" అని ఆయన వివరించారు.

విస్తరణ కాంక్ష గల చైనా, ఆసియా, ఆఫ్రికా ఖండాలను తన ఆధిపత్యం క్రిందకు తెచ్చుకోవాలనిఆశిస్తుందనగా, పాకిస్తాన్‌జమ్మూ—కాశ్మీర్ రాష్ట్రాన్ని బలప్రయోగంతో భుక్తం చేసుకోవాలని తాపత్రయ పడుతున్నదని శ్రీ శాస్త్రి చెప్పారు.

'చైనా, పాకిస్తాన్‌ల దురాక్రమణ కార్యకలాపాల దృష్ట్యా, మన విధానం ఏమిటో విశదమవుతూనే ఉంది. స్థానిక శక్తిని సైనిక శక్తితోనే ఎదుర్కొంటాం. మనం పోరాటాన్ని కోరటం లేదు. అయితే దురాక్రమణ జరిగినప్పుడు మనం పోరాడక తప్పదు." అని ప్రధాని మంత్రి తెల్పారు.

"పాకిస్తాన్‌కు ఉన్న కవచ దళాలు, స్థానిక పిచ్చుకులు మనకు లేక పోవచ్చు. అయితే మన జవానులకు ధైర్య పరాక్రమాలు ఉన్నాయి. వారు కేవలం తమ ధైర్య సాహసంతో పాకిస్తానీ కవచ దళాలను దెబ్బ తీశారు. పాటన్ టాంకులు, శాబర్‌జెట్ విమానాలను నాశనం చేశారు. మన జవానుల ఎదురు దాడులకు తట్టుకోలేక పాకిస్తానీ స్థానిక దళాలు పలాయనం చిత్తగించాయి. మన గ్నాట్ విమానాలు పాకిస్తానీ శాబర్ జెట్ విమానాలకంటే మిన్నగా పని చేశాయంటే మన స్థానాల్లో నైపుణ్యమే అందుకు కారణం. పాకిస్తానీ స్థానాలు తమ లక్ష్యాలను దెబ్బ తీయలేక పోయారు." అని శ్రీ శాస్త్రి వివరించారు.

తాష్కెంట్‌లో జరుగనున్న చర్చలను ప్రస్తావించి, భారత్—పాకిస్తాన్ దేశాల మధ్య సత్సంబంధాలు నిర్మాణం చేయాలని శ్రీ కోసిగిన్ ఆదుర్దా పడుతున్నట్లు శ్రీ శాస్త్రి చెప్పారు.

"పాకిస్తాన్‌తో శాంతియుతంగాను, స్నేహంగాను ఉండాలని మనం ఎల్లప్పుడూ కోరుతున్నాం. మనం ఏకో భూభాగాన్ని ఎన్నడూ కోరలేదు. అయితే పాకిస్తాన్ దురుద్దేశంతో మన భూభాగం మీద కన్నువేసింది. అది భారత్‌పై విద్వేష ప్రచారాన్ని కొనసాగిస్తోంది. భారతదేశం పిరికి దాడి చేయదని పాకిస్తాన్ ప్రకటిస్తే మనకంటే ఎక్కువగా ఆనందించే వారు మరొకరు ఉండరు. అలాంటి ప్రకటన చెయడానికి మనం సర్వదా సిద్ధంగా ఉన్నాం. పోరాటం అంతా మొదలైనా మనం కోరుకున్నాం.' అని ఆయన వివరించారు.

చైనా విషయం ప్రస్తావించి శ్రీ శాస్త్రి ఇలా అన్నారు : ప్రపంచాన్ని అసమర్థం పట్టించేందుకు చైనా యదార్థ విషయాలను తలక్రిందులు చేస్తోంది. మనం వారి భూభాగంలోకి ఎన్నడూ ప్రవేశించలేదు. ఇతరుల భూభాగాన్ని ఒక అంగుళం మేర కూడా ఆక్రమించుకోవాలన్న కోరిక మన కెన్నడూ లేదు. కాని చైనా పాకిస్తాన్‌లు ప్రపంచాన్ని అసమర్థం పట్టించేందుకే పోటీ పడుతున్నాయి. అని ఒక దానిని మించి మరొకటి అన్నట్టు ప్రకటనలు చేస్తున్నాయి ఈ రెండు దేశాలు దురాక్రమణ పంథాను అనుసరిస్తున్నాయి. ప్రపంచ ప్రభావిప్రాయాంతో వారికి నిమిత్తం లేకుండా పోయింది" అని కూడా ప్రధాన మంత్రి అన్నారు.

శ్రీ శాస్త్రి రాంచి విమానాశ్రయంలో ఉదయం 10—30 గంటలకు దిగారు. లక్ష మందికి పైగా జనం "లాల్ బహాదూర్ శాస్త్రికి జై", భారత్‌మాతా జిందాబాద్" దేశ్‌కె సురక్షాకేలియే జయ్ కుచ్ కరేంగే" (దేశ రక్షణ కోసం శాయశక్తులా కృషి చేస్తాం.) అంటూ దిక్కులు పిక్కటిల్లేలా నినాదాలు చేస్తూ ఆయనకు స్వాగతం చెప్పారు.

వియత్నాంలో కాల్పుల విరమణకు పోప్ విజ్ఞప్తి

వాటికన్‌నగరం డిసెంబర్ 19— వియత్నాంలో కాల్పుల విరమణ అమలు జరుపాలని పోప్‌పాల్ నేడు విజ్ఞప్తి చేశారు. కనీసం క్రిస్మస్ పండుగలోనయినా కాల్పుల విరమణ అమలు జరపాలని ఆయన కోరుతూ, అటు తరువాత ఈ వివాదం పరిష్కారానికి సంభాషణలు కొనసాగించాలని సూచించారు.

భారత్ పట్ల ఇతర దేశాల వైఖరి

డాక్టర్ జకేరియా వివరణ

బొంబాయి, డిసెంబరు 19 : "మనం అంతర్గతమైన బలహీనతను. కలిగివున్నంత వరకు, మనం ఎంతగా వాదించినా, ఎన్ని సమర్థనలను ఏర్పాటు చేసినా, మన సమస్యలను ఇతరులు అర్థం చేసుకొనడంలో మార్పు ఎంత మాత్రంరాదు. కనుక మనం అంతర్గతంగా బలం పెంచుకొని వ్యవహరించడం ఒక్కటే సవ్యమైన మార్గం" అని మహారాష్ట్ర మంత్రి డాక్టర్ రఫీ జకేరియా నేడిచ్చట చెప్పారు.

సమితి సర్వసభ్య సమావేశంలో భారత ప్రతినిధివర్గ సభ్యుడుగా పాల్గొన్న డాక్టర్ జకేరియా నేటి ఉదయం న్యూయార్క్ నుంచి ఇక్కడికి వచ్చి, విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ పైవిధంగా అన్నారు.

శ్రీ నెహ్రూ అనంతరం, భారత్‌ను గురించి వివిధ దేశాలవారికి ఒకవిధమైన నమ్మకాన్ని ప్రధాని శ్రీ శాస్త్రి కలిగించారని, ఇది చాలా గొప్ప విషయం అని కూడా డాక్టర్ జకేరియా అన్నారు. సమితిలో వివిధ సమస్యలపై భారత్ ప్రతినిధివర్గం ధైర్యంగాను, చొరవతోను, గట్టిగాను అనుసరించిన వైఖరివల్ల భారత్‌పట్ల అంత తేలికగా త్రోసివేయడానికి వీలులేదన్నభావం ఇతర దేశాలవారికి కలిగిందని చెప్పారు.

"ఇతరులు మనను గురించి ఏమి అంటున్నారనే ఆందోళన చెందక, మనకు మనం దేశాన్ని ఎలా పటిష్ఠం చేసుకొనగలం అనే దానిపై శ్రద్ధచూపడం ఆవశ్యకం అనే నమ్మకంతో" తాను సమితినుంచి తిరిగివచ్చినట్టు డాక్టర్ జకేరియా వివరించారు.

కాశ్మీర్ సమస్య తీరితే నిర్యుద్ధ సంధికి సిద్ధం

— అయూబ్ పాతపాట

కలకత్తా, డిసెంబరు 19 : కాశ్మీర్ సమస్య పరిష్కారానికి భారత్ సిద్ధపడితే నిర్యుద్ధ సంధి సాధ్యమని తాను సూచించినట్టు పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నేడు పునరుద్ఘాటించారు.

భారత్—పాకిస్తాన్‌ల మధ్య మళ్ళీ సంఘర్షణ తలెత్తితే, దానివల్ల సంభవించే వినాశకర పరిణామాలను ఉభయ దేశాలు కూడా భరించవలసి వస్తుందని అయూబ్ చెప్పారు.

అమెరికా, బ్రిటన్, పశ్చిమ జర్మనీలలో పర్యటించి అక్కడి నాయకులతో చర్చలు జరిపిన అనంతరం భక్కడను వచ్చిన తర్వాత పత్రికా విలేకరులతో అయూబ్‌ఖాన్ మాట్లాడుతూ, తాను గతవారం సర్వ ప్రతినిధి సభతో ప్రసంగించినప్పుడు చేసిన నిర్యుద్ధ సంధి ప్రతిపాదనను భారత నాయకులు తీవ్రంగా పరిశీలించగలన్న ఆశాభావం వ్యక్తంచేశారు.

జమ్మూ, కాశ్మీర్‌పై పాకిస్తాన్‌తో వివాదాన్ని భారత్ పరిష్కరించుకొనదలచినట్లయితే నిర్యుద్ధ సంధిపై సంతకం చేయాలని తాను ప్రతిపాదించానని అయూబ్ అన్నారు.

"భారత్‌కు ఈ ప్రతిపాదనను నేను చిత్తశుద్ధితో చేశాను. భారత్ నాయకులు దానిని తీవ్రంగా పరిశీలించగలరని ఆశిస్తున్నాను. జమ్మూ, కాశ్మీర్ సమస్య పరిష్కారం అయ్యి నట్టయితే, భారత, పాకిస్తాన్‌ల మధ్య సంబంధాలు హామూలు స్థాయికి రాగలవని నేను విశ్వసిస్తున్నాను" అన్నారు అయూబ్‌ఖాన్.

తాను అమెరికా అధ్యక్షుడు జాన్సన్‌తో తాష్కెంట్ సమావేశాన్ని గురించి చర్చించానని అయూబ్‌ఖాన్ పత్రికల వారికి చెప్పారు. పాకిస్తాన్‌లో ఒప్పందానికి రావడానికి భారతీయ నాయకులు ప్రదర్శించే సుముఖత్వంపై ఈ చర్చలు ఫలితాలు ఆధారపడి ఉంటాయని అయూబ్ అన్నారు. ఈ చర్చలు సోవియట్ ప్రధాని కోసిగిన్ సమక్షంలో జరుగుతాయని అయూబ్ చెప్పారు.

ఈ సమావేశంలో భారత్‌తో ఒప్పందానికి రావడంలో విఫలమైనట్టయితే "సెప్టెంబర్ 20వ తేదీన భద్రతా మండలి చేసిన తీర్మానం" ఉండనే ఉన్నదని అయూబ్ అన్నారు.

(యుద్ధవిరమణ జరిగి, భారత, పాకిస్తాన్ దళాలు రెండు ఆగస్టు 5 నాటి ముందు స్థావరాలకు ఉపసంహరించబడాలని, అతర్వాత "రాజకీయ సమస్యపై" చర్చ జరగగలని మండలి తీర్మానం కోరుతున్నది.

కాశ్మీర్‌నుంచి విద్రోహులు ముందుగా వైదొలగాలి

లేకపోతే సైన్యాల ఉపసంహరణకు భారత్ ఒప్పుకోదని స్వరణ్ సింగ్ ప్రకటన

చండీగఢ్, డిసెంబరు 19 : పాకిస్తాన్ ప్రాంతంనుంచి భారతసైన్యాల ఉపసంహరణకు సంబంధించిన ఏ పథకమైనా, జమ్ము, కాశ్మీర్‌లోనికి పాకిస్తాన్ ఎంపిన సాయుధ విద్రోహులను పూర్తిగా వెడలగొట్టేదిగా ఉండాలని విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నిన్న ఇక్కడి పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ అన్నారు.

దురాక్రమణకు నాందియైన ఈ పిలియాన్ని పట్టించుకొని ఏ పథకమూ కారణం నెలకొల్పలేదనీ, ఆ పథకాన్ని భారతదేశం అంగీకరించదని, ఆయన స్పష్టంచేశారు.

యుద్ధవిరమణకు సమితి చేసిన విజ్ఞప్తిని భారతదేశం ఆమోదిస్తూ, సైనికుల ఉపసంహరణకు ఏ పథకాలు రూపొందించడంలో సహాయపడగలనని తెలియజేసిందని ఆయన అన్నారు. అయితే పాకిస్తాన్ మరల దురాక్రమణ జరపదన్న నమ్మకం భారతదేశానికి కలగాలన్నారు.

విద్రోహుల ప్రవేశానికేకాక, వారి ఉపసంహరణకుకూడా పాకిస్తాన్ బాధ్యత వహించాలనీ, వారిని ప్రోత్సహించరాదనికూడా శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు.

శ్రీనివాస మల్లయ్య మృతి

న్యూఢిల్లీ, డిసెంబరు 19 : లోక్‌సభ సభ్యుడు శ్రీ యు. శ్రీనివాస మల్లయ్య నేటి ఉదయం హృద్రోగంవల్ల మరణించారు. ఆయన వయస్సు 64. సతీమణి వుంది.

ఈయన కొంతకాలం కాంగ్రెస్ కార్యకర్తగా పనిచేశారు.

శ్రీ మల్లయ్య బెంగుళూరు వెళ్లడానికి గాను నేటి ఉదయం పాలం విమానాశ్రయానికి బయలుదేరారు. హఠాత్తుగా గుండెపోటు వచ్చింది. వైద్యసహాయం అందకముందే మరణించారు.

శ్రీ మల్లయ్య భవుతికదేహాన్ని నేడు మంగళూరు తీసుకువెడుతున్నారు. అక్కడ అంత్యక్రియలు జరుగుతాయి.

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప, అర్థికమంత్రి శ్రీ రామకృష్ణహెగ్డే నేడొక ప్రకటనద్వారా శ్రీ మల్లయ్య హఠాన్మరణానికి దిగ్భ్రమను, గాఢసంతాపాన్ని ప్రకటించారు. శ్రీ మల్లయ్య సతీమణి శ్రీమతి ఛందిరకు తమ సానుభూతిని తెలియ జేశారు.

శ్రీ మల్లయ్య హఠాన్మరణానికి ప్రధాని శ్రీ శాస్త్రి తన గా

కొయ్యలగూడెంలో
ఆయుర్వేద వైద్య శిబిరం

కొయ్యలగూడెం, డిసెంబరు 17 : పశ్చిమ గోదావరిజిల్లా ఆయుర్వేద వైద్యుల సమితి ఆధ్వర్యంలో డాక్టర్ నూలి కృష్ణారావు అధ్యక్షతన జరిగింది. డాక్టర్ పి. వెంకటాచార్యులు కార్యదర్శి నివేదిక చదివారు. డాక్టర్ తానింకి వెంకటరత్నం, డాక్టర్ బి. ఎల్. శాస్త్రి ప్రసంగించారు. శ్రీ పి. వెంకటాచార్యులు గన్నవరం జరిగింది. తాలూకా వైద్యమండలికి ఈ క్రింది వారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సర్వశ్రీ బి. లక్ష్మణశాస్త్రి (అధ్యక్షుడు), తానింకి వెంకటరత్నం (ప్రధాన కార్యదర్శి), సోమంచి జగన్నాథం (ఉపాధ్యక్షుడు).

రాయన్ టీ
ఉత్తమమైన టీ
ప్రతిద్వంద్వంలేని ప్రాంతాలలో మా స్పెషల్ టీ కి ఏజెంట్లు కావలెను.
దయచేసి ఇంగ్లీషులో వ్రాయండి :
మేరియా టీ స్టోర్స్,
పోస్టు బాక్సు నెం. 1982
మద్రాసు-1 ఫోన్ : 26664.

మద్రాస్, హైకోర్టు కోర్టు
దావా నెం. 3149 of 1965
వాది: టి. నీలకంఠం.
ప్రతివాది: కె. సుబ్రమణ్యచెట్టి, నెం. 9—2—28, జిందాపీఠిచిత్తూరు (ఎ.పి.)
సరుకులు విక్రయించి డెలివరీచేసినందుకై రావలసిన రు 302—03 రాబట్టుకొని దావాలు వేసిన పై దావా మద్రాస్ స్మాల్ కాసెస్ కోర్టు జడ్జి కోర్టులో 6-1-1966 తేదీ విచారణ జరుగును ఆ దినమ ప్రతివాది హాజరుకానిచో దావా ఎక్స్‌పార్టీగా తీర్చబడును.
జె సత్యనారాయణ,
వాది తరఫు అడ్వకేటు.

పశ్చిమ గోదావరి జిల్లా సహకార మార్కెటింగ్ ఫెడరేషన్, ఏలూరు
కావలెను

పశ్చిమ గోదావరి జిల్లా సహకార మార్కెటింగ్ ఫెడరేషన్ ఏలూరు వారి హెడ్ ఆఫీసులో పనిచేయుటకు ఎని చేయుటకు క్రింద నివరించిన అర్హతలు గల అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. Minimum General Educational Qualifications S.S.L.C. Passed
Co operative Training pass [illegible]
[illegible] కావలెను.
[illegible] 20 సం.ల పై బడి 30 సం.ల [illegible] వుండాలెను.
[illegible] అలవెన్సులుకలిపి నెలకు రు.150/— [illegible] యువబడును
అభ్యర్థులు తమ దరఖాస్తులను, తమ అర్హతలు, అనుభవములు వివరిస్తూ తెల్లకాగితముపై స్వదస్తూరితో వ్రాసి, బిజినెస్ మేనేజరు, పశ్చిమ గోదావరి జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్, ఏలూరు అడ్రసునకు 31—12—1965 తేదీ లోగా పంపవలెను.
అభ్యర్థులు తమ స్వంత ఖర్చులపై యింటర్వ్యూకు పిలిచిన యెడల వ.గో. జిల్లా మార్కెటింగ్ ఫెడరేషన్‌వారి ఆఫీసు భవనమునకు రావలెను.
N. B :— గ్రాడ్యుయేట్లకు Ders డిప్లమా పుచ్చు అభ్యర్థులకు ప్రాధాన్యత యివ్వబడును. అర్హతలను బట్టి Special Scale యివ్వబడును.
(సం) వి వి ఆర్. పార్థసారథి.
వైస్ ప్రెసిడెంటు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంట్ (పాజెక్టు విభాగము)
శ్రీశైలము ప్రాజెక్టు సర్కిల్ (సివిల్)
శ్రీశైలము ప్రాజెక్టు కాలనీ.
టెండరు నోటీసు నెం 28/65 గగ

ఈ దిగువ నుదహరించిన పనికిగాను సీలువేసిన టెండర్లు కె—2 ఫారములో శ్రీశైలము ప్రాజెక్టు సర్కిలు (సివిల్) సూపరింటెండింగ్ యింజనీరు వారిచే శ్రీశైలము ప్రాజెక్టు కాలనీలో వారి కార్యాలయమునందు, తేది 10—1—66 సాయంత్రము 4—00 గంటలవరకు లీసికొనబడును.

వరుస నెం.	పని పేరు	ధరావత్తు	టెండరు ఫారముల ఖరీదు	కాంట్రాక్టు కాలపరిమితి
1.	చంద్రవాగుమీద యిసుక సేకరించి కృష్ణానదికి కుడి, ఎడమ, పశ్చిమగట్టులందు శ్రీశైలము ప్రాజెక్టు కాలనీ డామునకొరకు నగరపరచుట.	రు. 14250	రు. 10—20	4½ మాసములు రెండు పండల యూనిటు రూపాయలు మాత్రం.

టెండరు ఫారములకు దరఖాస్తులు, సూపరింటెండింగు యింజనీరు వారి పర్సనల్ అసిస్టెంటు గారికి, (శ్రీశైలం ప్రాజెక్టు కాలనీ, కర్నూలు జిల్లా) పంపుకొనవలయును. టెండరు ఫారముల ఖరీదు సూర్యాపురములోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచిమీద (డ్రాఫ్టుగా గాని, (లేక) సూర్యాపురం పబ్లిక్ రెజిరీలో గాని ఎగ్జిక్యూటివ్ యింజనీరు, మెటీరియల్స్ డివిజను, శ్రీశైలము ప్రాజెక్టు కాలనీ, వారిపేర పి. డబ్ల్యు. III—"Other remittances" ఖాతాకు చెల్లించి, నడరు బ్యాంకుడ్రాఫ్టు (లేక) చలాను, దరఖాస్తుతో పంపుకొనవలయును.

టెండరు ఫారములకు దరఖాస్తులు 30—12—'65 తేదీగాని లేక అంతకు తరువాతగాని పంపుకొనవలయును. టెండరు ఫారముల ఖరీదు ఎటువంటి పరిస్థితులలోను వాపసుయివ్వబడదు.

టెండరు ఫారములు ఆఫీసు పనిచేయు కాలములో 2—1—66 తేదీ తర్వాత దొరకును.

సూచన :—శ్రీశైలము ప్రాజెక్టు చీఫ్ యింజనీరు వారిపేర రూ. 50,000/—లు నిల కద ధరావత్తు చెల్లించియున్న కంట్రాక్టర్లు పై నుదహరించిన ధరావత్తులో 2/5 వంతు చెల్లించుటకు అనుమతించబడవచ్చును.

శ్రీశైలము (ప్రాజెక్టు సర్కిలు (సివిల్) } (సం) జె రాజారావు, సూపరింటెండింగు యింజనీరు.

రాజధాని వార్తలు

హైదరాబాద్ కేంద్ర పౌరసంఘం

నాలుగు ఉపసంఘాల రద్దు

("ఆంధ్రప్రభ" ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబర్ 19 : రాష్ట్ర పౌరసరఫరాల సంఘం అధ్యక్షులు పుల్లారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఉపధ్యాయి శ్రీ వాసుదేవనాయుడు, శ్రీ చార్‌వాలా, శ్రీ ఫిలాముద్దీన్ ఖాదరీలు హాజరైనారు.

రక్షణ కృషి, జాతీయ సమైక్యత, చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం, అవినీతి నిర్మూలనకు సంబంధించిన వివిధ అంశములను గురించి కూడా ఈ సమావేశం పరిశీలించింది.

హోంశాఖ వంటి పరుగు రాష్ట్రాలలో ఎలా పోరాడుతున్నారు దళాలు నిర్వహించాలని సూచించారు.

జనవరి 1 నుంచి జంట నగరాలలో ప్రవేశపెట్టే ఆహార ధాన్యాల రేషనింగును గురించి కూడా చర్చించారు. డిసెంబర్ 26 నుంచి సేకరించే జనాభా లెక్కలలో ఎవరిని వదలిపెట్టకుండాను, స్థిరత్వంకు ఎట్టి అవకాశం లేకుండాను నేయాలని సూచింపబడింది. ప్రజలకు అనుకూల విధంగా రేషనింగ్ దుకాణాలు తెరవాలని, 25 గడుకంటె ఎక్కువ మంది అతిథులు ఆహ్వానింపబడే విందుల విషయంలో ప్రభుత్వం గట్టి నిఘా ఉంచాలని సూచించబడింది.

మ. దుల తయారీలో స్వయంసమృద్ధి ముఖ్యం

గోవిందమీనన్ ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబర్ 19 : మందులు ఎప్పటి దినమతి చేసుకోవటానికి వీలైన మార్గం కన్పించే ఆధారమే ఉండటం మంచిది కాదని ప్రభుత్వ రంగంలోని పరిశ్రమలపై నియమించిన పార్లమెంటు సభ్యుల బృందానికి అత్యక్షులైన శ్రీ గోవిందమీనన్ పేర్కొన్నారు.

కూకట్‌పల్లిలో నింతటెక్స్ డ్రగ్స్ కర్మాగారంలో 5.8 లక్షల వ్యయంతో నిర్మించిన శిక్షణదారం హాస్టలును ఆయన ప్రారంభోత్సవం చేస్తూ మందుకు అవసరమైన మందులను ఎంత త్వరగా తయారు చేయగల గలిగితే అంత మంచిదని పేర్కొన్నారు.

విదేశీ దిగుమతి లేకుండా ప్రస్తుతం మనకు అవసరమైన అన్ని మందులను తయారు చేసుకొనుట కష్టతరం కావచ్చు. కొంచెం అలస్యమైనప్పటికీ దేశం మందుల తయారీ రంగంలో స్వయం పోషకత్వం సాధించాలి.

ఈ ప్రాజెక్టు నిర్మాణంలో సోవియట్ యూనియన్ చేసిన సహాయానికి శ్రీ మీనన్ కృతజ్ఞత తెలియ జేశారు.

సింతటిక్ (డ్రగ్స్) కర్మాగారంలో సోవియట్ నిపుణుడు శ్రీ బిడ్యేన్ ప్రసంగిస్తూ రష్యా సాంకేతిక సహాయం అంత జేయటమే కాక శిక్షణ కూడ యివ్వగలదని అన్నారు.

అంతకు ముందు ఇండియన్ డ్రగ్స్ అధ్యక్షుడు శ్రీ ఆర్. ఎల్. లాల్ స్వాగతోపన్యాసం చేశారు.

ప్రాజెక్టు అధికారి శ్రీ పిరాంత్రాయ్ వందన సమర్పణ చేశారు.

సతంబంధాలకు తాష్కెంట్ చర్చలు తొలి మెట్టు

జూర్గుల అభిభాషణ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబర్ 19 : తాష్కెంటులో జరుగబోవు శ్రీ శాస్త్రి శ్రీ అయూబ్ చర్చలు పరస్పర సత్సంబంధాలకు తొలి మెట్టుగా భావించాలని మాజీ గవర్నర్ శ్రీ బూర్గుల రామకృష్ణారావు అన్నారు.

ఉర్దూ ఆర్ట్స్ కళాశాల వారు ఉర్దూ హాలులో "లబ్జుల్ కలాం అజాద్ దినం" పేరుతో డా. రామకృష్ణారావు ప్రసంగిస్తూ భారత్ పాకిస్థాన్ దేశాల మధ్య సత్సంబంధాలు ఏర్పడే సుదినం సుదూరంలో లేదని అన్నారు.

భారత విభజనను స్వర్గీయ అజాద్ ఎన్నడూ అంగీకరించలేదు. చివరి వరకు ఆ ప్రతిపాదనను అయన వ్యతిరేకిస్తూనే ఉన్నారు. చివరకు విభజన జరగిన లోపూ కూడా ఆయన రెండు దేశాల సిద్ధాంతాన్ని అంగీకరించలేదు. భవిష్యత్తులో లోగా విభజన వలన ఎన్నో తీవ్ర పరిణామాలు ఏర్పడగలవని ఆయన పూహించారు. నేడు జరుగుతున్నది అదే అని శ్రీ రామకృష్ణారావు పేర్కొన్నారు.

భారతదేశపు అత్యంత ప్రసిద్ధ వ్యక్తి సాలాగా అజాద్ అని డా. రావు కొనియాడారు. గత విషయం పైన స్వయంగా కొన్ని అభిప్రాయాలు ఏర్పరచుకొనే వారు, కొన్ని విషయాలలో మహాత్మాగాంధీతో సైతం అయన ఏకీభవించలేదు అని డా. రామకృష్ణారావు అన్నారు.

జంటనగరాలలో గౌరవ మేజిస్ట్రేట్లు

59 మంది నియామకం

("ఆంధ్రప్రభ" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 19—జంటనగరాలలో మొదటి దశగల గౌరవ మేజిస్ట్రేట్లుగా వ్యవహరించేందుకు పుర ప్రముఖులుంది 59 మందిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. వీరు 1965 డిసెంబరు 4వ తేదీనుంచి రెండేళ్ళపాటు ఈ పదవిలో ఉంటారు.

ఖైరతాబాద్ మేజిస్ట్రేట్లుగాని యువ్వు లైనవారు: శ్రీయుతులు వేద్ ప్రకాశ్ బసాజ్, గుస్తావ్ వాల్‌ర్సాల్ హాగ్డార్, రావ్ బహదూర్ ఎ. జె. పిరస్వామి, శ్రీమతి మనోర్ జహారీ, కర్నల్ మదన్ గోపాల్ ఖైంటర్, జీతేలాల్ జైస్వాల్, ఎస్. నారాయణ దాస్, టి. ఎస్. పిళ్లై, ఎస్. సత్యనారాయణగుప్త, వెంకట కృష్ణాజీ ఘాగ్, శ్రీధర్ వామన్‌రావ్, బయాబారీ, ఠాకూర్, వి. హరిప్రసాద్ పత్రి నీతాలహాలందేయులు, కె. వెంకటరావు, అబ్దుల్ సుందర్ ఎహబుద్దీన్ హుమ్మద్, ప్రొఫెసర్ రాజ గోయల్, ఎం. ఎ. హమీద్, రావ్ సాహెబ్ పి. పెద్దకోటయ్య, సత్యనారాయణ పిట్టి, కె. నారాయణస్వామి, డాక్టర్ లక్ష్మీ దాస్ ఖత్రి, పి. వేణుగోపాల్, డాక్టర్ ఎస్. ఎస్. గౌడ్, వి. కె. మాధవ రావు, కుమారి పి. పద్మిష్ఠాదేవి, బి. తేజమల్ సురానా, బెల్లె బుడిక్షయ్య, బి. దేవరాజ్, ఎస్. ఆర్. వెంకటేశం, అన్నే నారాయణస్వామి, గులామ్ మహమ్మద్‌ఖాన్ లోధీ, డాక్టర్ జెమ్రా పాల్ ఖంటర్, ద్వారక ప్రసాద్‌సింగ్, [illegible] సుమిత్రా దేవి, బి. కాశిరెడ్డి, సి. హెచ్. జి. కృష్ణమూర్తి, ఎల్. పద్మరావు, శ్రీమతి జనేదాబేగం, సి. బి. నాయుడు, కె. ఎం. పర సంపాదరావు, గురుముఖ్‌సింగ్, జగత్‌సింగ్ సలూజా, బ్రిగేడియర్ పీర్‌తో ఫీజ్ అలీ, డాక్టర్ (కుమారి) కె. బింగారం, బి. పద్మినాథ్, డాక్టర్ క్వాజీ మహమ్మద్, అబ్దుల్ బారీ శ్రీమతి సుశీలాదేవి విద్యాలంకృత, పి. జగ, న్నాథం, సయ్యద్ మహమ్మద్ ఆలీఖాన్, పండర్పల్లి లక్ష్మి రంజనం, గోవింద్ మామిన్, డాక్టర్ గులామ్ దస్తగీర్, డాక్టర్ డి. ఎస్. బాబురావు, పరాంకుశదాసు, టి. ఆర్. వ్యాసశేకర్, జలాల్ ఇస్మాయిల్ ఇలియా, రాజారతన్ గోపాల్, శ్రీమతి విజయలక్ష్మి తి.

హైదరాబాద్ శివార్లలో కంపోస్టు ఎరువు కేంద్రం స్థాపన

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబర్ 18 : హైదరాబాదు నగరపాలక సంఘం త్వరలోనే ఒక కంపోస్టు ఎరువుల పథకాన్ని ప్రారంభించనున్నది. నగర శివార్లకు అయిదు మైళ్ళ దూరంలో ఉన్న మీనాక్‌పేట్ వద్ద 150 ఎకరాలలో ఈ కేంద్రం స్థాపించబడుతుంది. ఈ స్థలాన్ని బిన్నగనే ఎన్నిక చేయటం జరిగింది.

ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం ద్రవ్య సహాయం చేస్తుంది. ఈ పథకానికై ఈసంవత్సరానికి 35 లక్షల రూపాయలను కేంద్రం కేటాయించింది. ఈ కేటాయింపు గడువు 1966 మార్చి అఖరుకు ముగియు నున్నందున కేటాయించిన ద్రవ్యాన్ని వినియోగించుకోవటానికి కాల్పులేషన్ పూర్తి ఏర్పాట్లు చేసింది.

పంచాయితీరాజు మంత్రి డాక్టర్ ఎమ్. ఎస్. లక్ష్మీనరయ్య, నగరపాలక సంఘం కమిషనర్ శ్రీ అజిత్‌సింగ్‌తో చర్చించి, పై స్థలాన్ని సందర్శించి, తమ అభిమానం తెలిపారు.



ప్రధాని శ్రీ శాస్త్రి ఈ నెల 11 వ హైదరాబాద్ వచ్చినప్పుడు విమానాశ్రయంలో స్వాగత సన్నాహాలకై నిర్మించిన వైభవం పరామర్శ చేస్తున్న దృశ్యం.

బాప్టిస్టుపాలెంలో నాలుగిండ్లు పరశురామప్రీతి

విజయవాడ, డిసెంబరు 19 : ఈ ఉదయం సుమారు 11 గంటలప్పుడు భద్రపు బాప్టిస్టుపాలెంలో నాలుగు రాతికట్టడాలు పూర్తిగా అగ్నిహోత్రుడికి ఆహుతి అయినాయి. ప్రక్కనున్న ఒక మెంగళూరుంచెంచు యిట్టుకూడ కొంచెం అంటుకుంటేరాని అంతగా నష్టం కలుగలేదు.

అగ్నిమాపకదళ శకటాలు వెంటనే వచ్చి మంటలను చల్లార్చాయి. ఈ మంటలు చుట్టుప్రక్కల సుమారు 200 గజాల దూరంలోనున్న యింటివారందరిని హడల కొట్టాయి. వారందరు వారి వారి సామానులను యిండ్లలోనుంచి బయటకు చేరవేసుకోటంలో నిమగ్నులైనప్పటికి, కాలిన ఇండ్లకు ప్రక్కనేవున్న ఒక చెట్టు మంటలను ప్రక్కకు ప్రాకుండా అరికట్టింది. అగ్నిప్రకోపాన్ని ముఖ్యం అగ్నిహోత్రుడికి ప్రియమిత్రుడైన వాయుదేవుడు సమయానికి సహాయ నిరాకరణంచేసి, తన ప్రశాంత పీడనతో దీటలను కూపెట్టి, అక్కడంతా. లేకపోతే ఆ పేట మొత్తానికి ప్రమాదం ఏర్పడివుండేది.

మొట్టమొదట నిప్పు అంటుకున్నట్లుగా గుర్తించి పంటదేవుకుంటున్నదట. ఆ నిప్పు దూరుకు అంటుకోగానే భయపడి యింట్లోని సామానులన్నీ బయటకు లాగేసుకుంటున్నారట. కాని ఆ కంగారులో ఆ నిప్పును వెంటనే చల్లార్చే ప్రయత్నం చేయలేదట. అంతటితో ఆ మంటలు పెద్దవై ప్రక్కనున్నదంతకూడ వ్యాపించాయట. ఆ ప్రక్కయింటలో పక్కలో పడుకొని పసిపాపకు పాలిస్తున్న ఒక బక్కబ్రాహ్మణ తన కప్పుమీద మంటలు చూడగానే పసి పాపను చంకనెట్టుకొని బయటికి పరుగెత్తింది. అంతటితో ఆమె పడుకున్నప్రదేశంలో జరిగిన వాలాసామానులు కాలిపోయాయి. గత కొద్దినెలలుగా అగ్నిప్రమాదం జరిగిన సంఘటనలలో ఇంతగా భీతి వ్యాపించిన ప్రమాదం జరుగలేదు.

—:o:—

నల్గొండ, అనంతపురం జిల్లాల్లో భూగర్భ నీటి సర్వే

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబర్ 17 : కేంద్ర ప్రభుత్వ భూగర్భ పరిశోధన శాఖవారు ప్రస్తుతం నల్గొండ, అనంతపురం జిల్లాలో భూగర్భ నీటి సర్వే జరుపుతున్నారు.

గతంలో ఈప్రాంతాలలో సర్వేను రాష్ట్రంలోని పదకొండు జిల్లాలలో చేశారు. రాయలసీమ రాతిప్రాంతం కావడం వల్ల, భూగర్భ నీటిని వినియోగంలోనికి తేవడానికి ఎక్కువ ఖర్చుకాగలదని, చాలాలోతుగా డ్రిల్లింగ్ చేయవలసి ఉంటుందని అనుకుంటున్నారు.

అయితే యీ సంవత్సరం వర్షాలు లేకపోవడం వల్ల వ్యవసాయం మీద ఆధారపడి జరుగుతున్నదనటానికే కరువు ఏర్పడే పరిస్థితులు ఏర్పడినందువల్ల, భూగర్భ నీటిని వినియోగంలోనికి తెచ్చుకోవలసిన అవసరం యిప్పుడు ఎక్కువ అయింది.

—:o:—

తూర్పు బెంగాలులో ఒక పెద్ద నగరంపై కట్టడి విధింపు

జకార్తా, డిసెంబర్ 18 : ఇండోనేషియా కమ్యూనిస్టు కార్యకలాపాలకు ఆలవాలంగా పుంటున్నదని పేర్కొనబడుతున్న — తూర్పుబెంగాలోని— ఒక పారిశ్రామికనగరం పూర్తిగా కట్టడి విధించి ప్రాంతంగా ప్రకటించినట్లు తెలుస్తోంది. నగరంలో ఉద్యోగాలు లున్నవారెవరు యితరులు లేకుండా. అలాగే నగరంలో ఉద్యోగులు జేసేవారిని ఒక గడువులోపల వెళ్ళిపోవలసి గడువు నిశ్చయించారు.

ఈ నగరంలో 15 లక్షల జనాభా వుంటుందని అంచనా వున్నది. అంతేగాక పట్టణ పోలీసులతో కమ్యూనిస్టుపార్టీని నిషేధించి నట్లు కూడా యీ వార్తాసంస్థ ప్రకటించింది.

రు. 1 కోటి ఖర్చుతో కుటుంబ నియంత్రణ కార్యక్రమం

4 వ ప్రణాళిక మొదటి సంవత్సరంలో అమలుకు ప్రభుత్వ నిర్ణయం: శ్రీ కె. బి. లాల్ వెల్లడి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 18—నాలుగవ ప్రణాళిక మొదటి సంవత్సరంలో, రాష్ట్రంలో కుటుంబ నియంత్రణ అన్ని కలాపాలను అమలు చేసేందుకు 1.08 కోట్ల రూపాయలను, రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది.

ఈ సంగతి వెల్లడిస్తూ, ఆంధ్రప్రదేశ్‌లో జనాభా సంఖ్యను అదుపులో ఉంచే పథకం లో, మొత్తం 2.40 లక్షల స్టెరిలైజేషన్లు, స్త్రీ, పురుష నిరోధక సాధనాల పంపిణీ జరగాలని ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్ణయించిందని, వైద్య, గృహ నిర్మాణ, పుర పాలక పరిపాలనా శాఖ కార్యదర్శి శ్రీ కె. బి. లాల్ విలేకరులతో చెప్పారు.

జనాభా సంఖ్యను నియంత్రణలో ఉంచవలసిన అవసరాన్ని గురించి వివరిస్తూ, ప్రస్తుత ఆర్థిక పరిస్థితిలో కుటుంబ నియంత్రణ అన్నది అంత ప్రధానమైనది అభిప్రాయం కొందరి మనుషుల్లో వున్నదనీ, అన్నదాన రాలు ప్రధానమే అయినా, కుటుంబ నియంత్రణకు కూడా ప్రాముఖ్య నివ్వవలసి వున్నదనీ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందనీ శ్రీ లాల్ అన్నారు.

నెలకి నూరు రూపాయలున్నా అక్కువ ఆదాయంగలవారు, స్టెరిలైజేషన్ చేయించుకుంటే, వారికి పది రూపాయల చొప్పున పరిహారం ఇవ్వాలని, ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన చెప్పారు.

జనాభా సంఖ్యను అదుపులోనికి తీసుకురావటం, కుటుంబ నియంత్రణ పద్ధతులను, రాష్ట్ర వ్యాప్తంగా, ప్రచారం చేసి, స్టెరిలైజేషన్ చేయించుకునేవారికు ప్రజల మన్ననను పెర్చేలా చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని శ్రీ లాల్ అన్నారు.

గ్రామ ప్రాంతాలలో లక్ష్యిడి ప్రజలను తరచుగా కలుసుకొని, కుటుంబ నియంత్రణను గురించి బోధించేందుకు, ప్రతి పరిషేలో జనాభాను ఒక ప్రాథమిక ఆరోగ్య కార్యకర్తను, ఒక నర్సును, ఒక మంత్రసానిని ప్రభుత్వం నియమించిందని ఆయన చెప్పారు. కుటుంబ నియంత్రణ బోధనా పనులకుగాను, ప్రతి జిల్లాకు ఒక శిక్షణా విభాగ ప్రజల్లోకి వ్యాప్తి చెందేలా చేయాలని కూడా ఉద్దేశించబడింది.

ఈ సంవత్సరం, డిసెంబరు 18 నుంచి, హైదరాబాదులోని ఎమ్మెల్యేస్ క్వార్టర్లలో కుటుంబ నియంత్రణ పాలోత్సవాలు జరుగుతాయి. కొత్త కుటుంబ నియంత్రణ సాధనం 'లూప్' ప్రచారం ఘనంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోబడుతుంది.

రాష్ట్రంలో పలు ప్రాంతాలలో కుటుంబ నియంత్రణ కార్యక్రమం శీఘ్రగతిన నడుపుతున్నట్లు, హనుమకొండ కుటుంబ నియంత్రణ శిబిరాలను ఏర్పరచవలసిందిగా రాష్ట్రంలోని కుటుంబ నియంత్రణ కేంద్రాలన్నింటికి కోరాలని ప్రభుత్వం యోచిస్తున్నదని శ్రీ లాల్ చెప్పారు.

కొత్త కుటుంబ నియంత్రణ సాధన 'లూప్' ప్రజల మనసును ఆకర్షిస్తున్నదనీ నగరంలోని ఒక ఆస్పత్రిలో గత జులై నుంచి 400లూప్‌లు వాడటం జరిగిందనీ, అందులో 291 మంది హిందువులు, 92 మంది ముస్లింలు, మిగతావారు క్రైస్తవులు తదితర జాతులవారు ఉన్నారనీ శ్రీ లాల్ అన్నారు. అందులోఎక్కువమంది 20నుంచి 30 సంవత్సరాల వయసుగలవారనీ, వారికి ముగ్గురు అంతకు మించి పిల్లలు వున్నారనీ ఆయన చెప్పారు. ఈ అంతరిలోని ఒక పది మంది విషయంలోనే ఈ నూతన సాధనం పనిచేయలేదన్నారు.

మహారాష్ట్రకి మాబల్రైస్త్రీకరణ ప్రచారం లాగ సప్తమ హిమాచ్చలమంతా, మనలో ఒక ప్రాంతంలో, కుటుంబనియంత్రణ సమాచారం 'పెయింటింగ్' పథకం ప్రవేశపెట్టింది, ఆ ప్రాంతంలోని కుటుంబాల సభ్యులను గురించి వివరాలు తెలుసుకొని, ఆ సమాచారం యిస్తున్నవారికి, ఆ ప్రాంతంలో ఒక దిన ప్రాంతంలోనికి, కుటుంబ నియంత్రణను గురించి సలహాలను, నిర్ణయ పత్రాలను సేకరించి నట్లు కూడా యీ వార్తాసంస్థ ప్రకటించింది.

ఈ సంవత్సరం, డిసెంబరు 18 నుంచి, హైదరాబాదులోని ఎమ్మెల్యేస్ క్వార్టర్లలో కుటుంబ నియంత్రణ పాలోత్సవాలు జరుగుతాయి. కొత్త కుటుంబ నియంత్రణ సాధనం 'లూప్' ప్రచారం ఘనంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోబడుతుంది.

రాష్ట్రంలో పలు ప్రాంతాలలో కుటుంబ నియంత్రణ కార్యక్రమం శీఘ్రగతిన నడుపుతున్నట్లు, హనుమకొండ కుటుంబ నియంత్రణ శిబిరాలను ఏర్పరచవలసిందిగా రాష్ట్రంలోని కుటుంబ నియంత్రణ కేంద్రాలన్నింటికి కోరాలని ప్రభుత్వం యోచిస్తున్నదని శ్రీ లాల్ చెప్పారు.

కొత్త కుటుంబ నియంత్రణ సాధన 'లూప్' ప్రజల మనసును ఆకర్షిస్తున్నదనీ నగరంలోని ఒక ఆస్పత్రిలో గత జులై నుంచి 400లూప్‌లు వాడటం జరిగిందనీ, అందులో 291 మంది హిందువులు, 92 మంది ముస్లింలు, మిగతావారు క్రైస్తవులు తదితర జాతులవారు ఉన్నారనీ శ్రీ లాల్ అన్నారు. అందులోఎక్కువమంది 20నుంచి 30 సంవత్సరాల వయసుగలవారనీ, వారికి ముగ్గురు అంతకు మించి పిల్లలు వున్నారనీ ఆయన చెప్పారు. ఈ అంతరిలోని ఒక పది మంది విషయంలోనే ఈ నూతన సాధనం పనిచేయలేదన్నారు.

మహారాష్ట్రకి మాబల్రైస్త్రీకరణ ప్రచారం లాగ సప్తమ హిమాచ్చలమంతా, మనలో ఒక ప్రాంతంలో, కుటుంబనియంత్రణ సమాచారం 'పెయింటింగ్' పథకం ప్రవేశపెట్టింది, ఆ ప్రాంతంలోని కుటుంబాల సభ్యులను గురించి వివరాలు తెలుసుకొని, ఆ సమాచారం యిస్తున్నవారికి, ఆ ప్రాంతంలో ఒక దిన ప్రాంతంలోనికి, కుటుంబ నియంత్రణను గురించి సలహాలను, నిర్ణయ పత్రాలను సేకరించి నట్లు కూడా యీ వార్తాసంస్థ ప్రకటించింది.

కుటుంబ నియంత్రణ పాలోత్సవాలు జరుగుతాయి. కొత్త కుటుంబ నియంత్రణ సాధనం 'లూప్' ప్రచారం ఘనంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోబడుతుంది.

రాష్ట్రంలో పలు ప్రాంతాలలో కుటుంబ నియంత్రణ కార్యక్రమం శీఘ్రగతిన నడుపుతున్నట్లు, హనుమకొండ కుటుంబ నియంత్రణ శిబిరాలను ఏర్పరచవలసిందిగా రాష్ట్రంలోని కుటుంబ నియంత్రణ కేంద్రాలన్నింటికి కోరాలని ప్రభుత్వం యోచిస్తున్నదని శ్రీ లాల్ చెప్పారు.

కొత్త కుటుంబ నియంత్రణ సాధన 'లూప్' ప్రజల మనసును ఆకర్షిస్తున్నదనీ నగరంలోని ఒక ఆస్పత్రిలో గత జులై నుంచి 400లూప్‌లు వాడటం జరిగిందనీ, అందులో 291 మంది హిందువులు, 92 మంది ముస్లింలు, మిగతావారు క్రైస్తవులు తదితర జాతులవారు ఉన్నారనీ శ్రీ లాల్ అన్నారు. అందులోఎక్కువమంది 20నుంచి 30 సంవత్సరాల వయసుగలవారనీ, వారికి ముగ్గురు అంతకు మించి పిల్లలు వున్నారనీ ఆయన చెప్పారు. ఈ అంతరిలోని ఒక పది మంది విషయంలోనే ఈ నూతన సాధనం పనిచేయలేదన్నారు.

ఖాదీ బోర్డు బాకీ వసూలు

ప్రత్యేక అధికారి నియామకం

("ఆంధ్రప్రభ" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 18 : గత కొన్ని సంవత్సరాలుగా ఖాదీరు, గ్రామపరిశ్రమల బోర్డులు అందజేస్తున్న దాదాపు 20 లక్షల రూపాయలు వసూలు చేయటానికి డిప్యూటీ కలెక్టరు శ్రీ మూర్తిని ప్రత్యేక అధికారిగా రాష్ట్రప్రభుత్వం నియమించింది. బాకీ వెళ్ళవలసినవారిని సబ్‌డివిజన్ వారీగా విడిగ పట్టాలక్షణాలను అందచేసి జరిగిన వసూళ్ళ వివరాలను అందచేయవలసిందిగా ఆదేశాలు ఇచ్చారు. ఈ ప్రత్యేక అధికారి పర్యటనలు చేస్తూ, బాకీలు వసూలుచేయటమే గాక నిర్బంధ చర్యలు తీసుకొనే అధికారం కలిగివున్నారు.

మద్రాసు గవర్నరు హైదరాబాదు ప్రయాణం

హైదరాబాదు, డిసెంబరు 19 : మద్రాసు గవర్నరు శ్రీ జయచామరాజ వడయార్ ఢిల్లీనుంచి విమానంద్వారా ఈనెల 20వ తేదీ ఉదయం హైదరాబాదు వస్తారు. రాజభవనలో వుంటారు. 21 వ తేదీ ఉదయం బయలుదేరి మద్రాసు వెళ్ళిపోతారు.

** దినఫలం **

నూతన వ్యవహారాలు : డిసెంబరు 20 సోమవారము—ఉత్తర మంచిది. ఉదయం గం. 9—21 వరకు నక్షత్రం మంచిది కాదు. తరువాత మంచిది. 21 మంగళవారం తిథి మంచిదికాదు. ఉదయం గం. 10—31 నక్షత్రం మంచిదికాదు.

ప్రయాణాయ : డిసెంబరు 21 మంగళవారం—తిథి మంచిదికాదు. ఉదయం గం. 10—31 వరకు నక్షత్రం మంచిది. (పడమటి యోగం మంచిదికాదు.) తరువాత సామాన్యం. (నుడుక యోగం మంచిదికాదు.)

(మధ్యమము, దుర్ముహూర్తములు గమనించగలరు.)

జన్మనక్షత్రం :

డిసెంబరు 20 : ఈ మాసమంతా సాధారణంగా పని చేయుచుండటి నీలుగు పనులుగా. కొన్నివ్యవహారాల్లో మీరు ఎంత మంచిగా ప్రవర్తించినా అవి ఇతరులకు నెరుగనే కన్పిస్తుంది. మీరు ఇచ్చినవారు గుర్తించిన ఆర్థికవ్యవహారాలకు ఇష్టపడు. ఇబ్బంది పడుతుంది. సామాజికతోకూడిన వ్యవహారాల్లో మీ స్థానం పెరుగుతుంది. ఉద్యోగంలో ఆటంకాలు కొన్ని ఆటంకాలు గుర్తు కాగల సూచనలు ఉన్నాయి. సంవత్సరాంతానికి కొంచెం మంచి పరిస్థితులు ఏర్పడతాయి. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. విద్యార్థులు మొదటనుంచి శ్రద్ధగా చదవడం అవసరం.

20 సోమవారం—తిథి మంచిది. ఉదయం

దేశభాషా పత్రికలకు మంచిభవిష్యత్తు: ప్రధాని ఆశాభావం

లలితాబాద్, డిసెంబర్ 19 : ఇంగ్లీషు పత్రికలతో పోలిస్తే, దేశ భాషా పత్రికల ఆర్థిక స్థితి బాగాలేదని, ఇంగ్లీషు పత్రికల స్థానాన్ని భాషా పత్రికలు తీసుకుని పురోగమించే రోజు త్వరలోనే రాగలదని తాను ఆశిస్తున్నానని ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి అన్నారు.

ఉత్తరప్రదేశ్ పత్రికా రచయితల సంఘం 18వ జాతీయ కార్యక్రమాన్ని నిన్న శుక్రవారం ప్రధాన మంత్రి ప్రారంభిస్తూ పై విధంగా అన్నారు:

దేశ భాషా పత్రికలను ప్రజలు ప్రోత్సహించాలి మే అవి మనుగడ ఉండడానికి కారణం అంటూ, ఈ పత్రికలు ప్రోత్సహించబడుతుందని ప్రజలకు శ్రీ శాస్త్రి విజ్ఞప్తి చేశారు.

మొత్తంమీద ప్రజలపైన, దేశంపైన మంచి ప్రభావం ఉండే ప్రజాభిప్రాయాన్ని సృష్టించాలి అని పత్రికా రచయితలకు ప్రధాని సలహా ఇచ్చారు.

వార్తాపత్రికలు ప్రపంచంలో ప్రముఖ పాత్రను వహిస్తున్నాయనడంలో అసుమాత్రమేలేదని, కాని మనదేశంలోని పత్రికలకు ఒక ప్రత్యేక క్షేత్ర ఉన్నదని, అన్నారు.

ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు పత్రికలకు ఉన్నదనీ, అయితే అది నిర్మాణాత్మకంగా ఉండాలనీ, పరిస్థితిని మెరుగుపరచడానికే ఎత్తుగడలోప్రయత్నించాలనీ, ఉన్నదానిని నాశనం చేయడానికాదనీ అన్నారు.

ఎత్రికా రచయితల కోర్కెలను ప్రస్తావించి, వారి పరిస్థితి మెరుగుపరచేందుకు ప్రభుత్వము, పత్రికా యజమానులు కృషి చేయాలన్న వారి అభిప్రాయంతో ఏకీభవిస్తానని అయితే మీ కోర్కెలు వెలువడాన్ని గురించి సూరం విజనాథరాదు వారికి ప్రధాని సలహా ఇచ్చారు.

పాకిస్తాన్‌తో వచ్చిన సంఘర్షణలో పత్రికల్నీ ప్రభుత్వంతో పూర్తిగా సహకరించి నందుకు ప్రధాని కృతజ్ఞత తెలిపారు.

ఆస్సోసియేషన్ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎన్ కౌకర్ స్వాగతం చెప్పారు.

రాష్ట్రపతి రాధాకృష్ణన్, ఉత్తరప్రదేశ్ గవర్నర్ శ్రీ విశ్వనాథదాస్, కేంద్ర కార్మిక మంత్రి శ్రీ డి. సంజీవయ్య, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీమతి సుచేత కృపలానీ సమావేశం జయప్రదం కావాలని శుభాకాంక్షలు పంపారు

కాలేజి విద్యార్థి హత్య: మరికొన్ని వివరాలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

గుంటూరు, డిసెంబరు 18—కేవలం [redacted] డబ్బాయిలు సాధించాలనే ప్రయత్నంలో అరుకోకుండానే ఒక మిత్రుని హత్యకు పాలు ఇక్కడ శ్రీ రామినేని భవానీ ప్రసాద్ ఎలిమెంటరీ స్కూలు అగ్రేకరించారు. మనిషిలోను అప్పనకుమార్, ఇతను బడే క్లాసు విద్యార్థులు చేతిహాతులు కూడ. ఆరోజు తన ఇంట్లో వారు ఇచ్చిన 5 రూపాయలను ఎక్కడో పోగొట్టుకున్నాట్ట ఆ 5 రూపాయలు ఎలాగైనా సాధించాలని ప్రయత్నానికి పూనుకున్నాడు. ఎలిస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన కళాశాల ఎన్ సి సి పెరేడ్‌కు హాజరై తన స్నేహితుడైన లక్ష్మీకుమార్‌వద్ద అయిదు రూపాయలు ఉన్నాయని ప్రయత్నంలో ఆతడ్ని హింసించి కాలేజీవరకు హాట్టాడుకుంటూ తీసుకొచ్చారు. లేబరేటరీపై అంతస్తుమీద ఆ వారిద్దరు పరస్పర స్నేహితుడు కూడా వేచి ఉంటాడని చెప్పి మెల్లగా పైకి తీసి కెళ్లారట్ట. అతను కిటికీలోనుంచి లోనికి హఠాత్తుగా వచ్చి గొంతు బిగించేసి వేశారట. "అంతటితో వళ్ళు తెలియకుండా పడిపోతాడు. అతని చేతికున్న డబ్బువాచి తీసికెళ్లి తన సంకల్పం తీర్చుకొన్నారు" అని అతడు అనుకున్నాడు. తన పని ముగించుకొని వెంటనే వెళ్లిపోయారు. పోలీసు అధికారులు పైదరాబాదునుండి తెప్పించిన కుక్కలు హంతకుని పట్టలేకపోయాయి. కాని, వేరప్పుడు చేసిన ఏమాత్రం ఆచూకీ తెలియని అధికారులకు ఫలానాస్థంలో నేరం జరిగిందేమో అని భిన్నంగా చూపించగలిగాయి. పదే పదే ఆ కుక్కలు నేడ పైకిపోయి కార్యం జరిగిన చోట కూర్చుండేవి. దీని ఆధారంగా తీసుకొని పోలీసు అధికారులు తమ దర్యాప్తు ప్రారంభించారు.

పోలీసు పెరేడ్ గ్రౌండ్సులోనుండి పిల్లవాడు వస్తుండగా చూచినవారు పోలీసు అధికారులకు సమాచారం అందజేశారు. హిందు కళాశాల పోలీసులు చూచినవారు కూడ ఆ సమాచారం అందజేశారు. కాని ఆ చంపిన విద్యార్థి పేరు ఎవరికి తెలియదు. కాని అతడు డబ్బువాచి తీసుకొనిపోయి ఒక షాపులో అమ్మివేసి 5 రూపాయలు తీసుకున్నాడని పోలీసు ఆ కొట్టు వ్యాపారిని ఆ విద్యార్థి ఫోటో ప్రసాద్ అని చెప్పాడు. దాన్ని బట్టి ఇతనిని ప్రసాద్ అనే పేరుగల విద్యార్థిగా గుర్తించారు. ఆ విద్యార్థిని తెప్పించి ఇంటికి తీసుకొనిపోగా ఆతనితల్లి ఈ దృశ్యం చూచి మూర్ఛపోయిందట.

ప్రసాద్ బంధువులలో ఎప్పుడు అతనెక్కడ ఉంటాడో చెప్పి మెల్లగా పైకి తీసి కెళ్లారట్ట అతను కిటికీలోనుంచి లోనికి హఠాత్తుగా వచ్చి గొంతు బిగించేసి వేశారట. "అంతటితో వళ్ళు తెలియకుండా పడిపోతాడు. అతని చేతికున్న డబ్బువాచి తీసికెళ్లి తన సంకల్పం తీర్చుకొన్నారు" అని అతడు అనుకున్నాడు. తన పని ముగించుకొని వెంటనే వెళ్లిపోయాడు. పోలీసు అధికారులు పైదరాబాదునుండి తెప్పించిన కుక్కలు హంతకుని పట్టలేకపోయాయి. కాని, వేరప్పుడు చేసిన ఏమాత్రం ఆచూకీ తెలియని అధికారులకు ఫలానాస్థంలో నేరం జరిగిందేమో అని భిన్నంగా చూపించగలిగాయి. పదే పదే అ కుక్కలు నేడ పైకిపోయి కార్యం జరిగిన చోట కూర్చుండేవి. దీని ఆధారంగా తీసుకొని పోలీసు అధికారులు తమ దర్యాప్తు ప్రారంభించారు.

పోలీసు పెరేడ్ గ్రౌండ్సులోనుండి పిల్లవాడు వస్తుండగా చూచినవారు పోలీసు అధికారులకు సమాచారం అందజేశారు. హిందు కళాశాల పోలీసులు చూచినవారు కూడ ఆ సమాచారం అందజేశారు. కాని ఆ చంపిన విద్యార్థి పేరు ఎవరికి తెలియదు. కాని అతడు డబ్బువాచి తీసుకొనిపోయి ఒక షాపులో అమ్మివేసి 5 రూపాయలు తీసుకున్నాడని పోలీసు ఆ కొట్టు వ్యాపారిని ఆ విద్యార్థి ఫోటో ప్రసాద్ అని చెప్పాడు. దాన్ని బట్టి ఇతనిని ప్రసాద్ అనే పేరుగల విద్యార్థిగా గుర్తించారు. ఆ విద్యార్థిని తెప్పించి ఇంటికి తీసుకొనిపోగా ఆతనితల్లి ఈ దృశ్యం చూచి మూర్ఛపోయిందట.

ప్రసాద్ బంధువులలో ఎప్పుడు అతనెక్కడ ఉంటాడో చెప్పి మెల్లగా పైకి తీసి కెళ్లారట్ట అతను కిటికీలోనుంచి లోనికి హఠాత్తుగా వచ్చి గొంతు బిగించేసి వేశారట. "అంతటితో వళ్ళు తెలియకుండా పడిపోతాడు. అతని చేతికున్న డబ్బువాచి తీసికెళ్లి తన సంకల్పం తీర్చుకొన్నారు" అని అతడు అనుకున్నాడు. తన పని ముగించుకొని వెంటనే వెళ్లిపోయాడు. పోలీసు అధికారులు పైదరాబాదునుండి తెప్పించిన కుక్కలు హంతకుని పట్టలేకపోయాయి. కాని, వేరప్పుడు చేసిన ఏమాత్రం ఆచూకీ తెలియని అధికారులకు ఫలానాస్థంలో నేరం జరిగిందేమో అని భిన్నంగా చూపించగలిగాయి. పదే పదే అ కుక్కలు నేడ పైకిపోయి కార్యం జరిగిన చోట కూర్చుండేవి. దీని ఆధారంగా తీసుకొని పోలీసు అధికారులు తమ దర్యాప్తు ప్రారంభించారు.

దేవదారు వృక్షం శత జయంతి

బొంబాయి, డిసెంబర్ 19 : ఆఫ్రికా అభివృద్ధికి ప్రత్యేకమైన కృషి చేసిన ప్రఖ్యాత స్కాట్లండ్ మిషనరీ డా. డేవిడ్ లివింగ్‌స్టోన్ నూరేళ్ల క్రితం యిక్కడ "పర్వి మిషన్ ఆవరణ"లో నాటిన ఆఫ్రికన్ దేవదారువృక్షానికి "శతజయంతి"ని యిక్కడ నిన్న జరిపారు. ఈ దేవదారు అపురూపమైన జాతి వృక్షం. దీని ఎత్తు 60 అడుగులున్నది. దీనిపై 6 పం.లు క్రితం అప్పటి "పర్వి మిషన్ హోం" వార్డన్ ఒక ఫలకాన్ని తాపించారు. దానిపై — 1865 లో యీ వృక్షాన్ని డా. లివింగ్‌స్టోన్ నాటినట్లున్నది. ఆయన బొంబాయిలో సంస్మరణార్థం కూడా యీ వృక్షశతజయంతిని జరిపారు. ఈ ఉత్సవానికి భారతీయ విద్యాపీఠ స్థాపకులు అధ్యక్షులు అయిన శ్రీ మున్షీ ప్రధాన అతిథిగా వచ్చారు.

రష్యా వ్యవసాయ మంత్రితో సుబ్రహ్మణ్యం చర్చలు

మాస్కో, డిసెంబర్ 18 : అమెరికా వెడుతూ, దారిలో మాస్కోలో ఆగిన భారత ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం గవర్నరి రష్యా వ్యవసాయమంత్రి శ్రీ మస్టిస్లావ్‌తో సుహృద్భావ సంభాషణలు జరిపారు.

భారత ఆహారమంత్రిని కలుసుకొనేందుకు ప్రత్యేకంగా విమానాశ్రయానికి వెళ్లిన సోవియట్‌మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యాన్ని రష్యా రమ్మని ఆహ్వానించారు. శ్రీ సుబ్రహ్మణ్యం ఆ ఆహ్వానాన్ని అంగీకరించి, పై సంవత్సరం తాము సోవియట్ యూనియన్ సందర్శించగలమని చెప్పారు.

భారతదేశం రావలసిందిగా శ్రీ సుబ్రహ్మణ్యం సోవియట్ వ్యవసాయమంత్రిని ఆహ్వానించగా, దానికి ఆయన అంగీకరించారు.

"జెమిని-7" రోదసి యాత్ర విజయవంతంగా సమాప్తి

అమెరికా అంతరిక్షయాత్రికులు సురక్షితంగా తిరిగి రాక

హ్యూస్టన్, డిసెంబర్ 18 : అమెరికన్ రోదసీయాత్రికులు ఫ్రాంక్ బోర్మన్, జేమ్స్ లోవెల్ రెండువారాల చరిత్రాత్మకమైన అంతరిక్షయాత్ర జయవంతంగా ముగించుకొని సరిగా నిర్ణీత సమయానికి, నిర్ణీతస్థలానికి విమానంలో వచ్చి దిగారు.

వారు పయనించిన "జెమిని—7" రోదసీ నౌక నిర్ణీతస్థలానికి 9 మైళ్ళదూరంలో అట్లాంటిక్ సముద్రంలో పడింది.

"జెమిని—7" విశ్వయాత్రి భారత ప్రమాణిక కాలంప్రకారం 7—35 గంటలకు క్రిందికి దిగింది.

హెలికాప్టర్ రోదసీయాత్రికులను సమీపంలోని "వాస్ప్" నౌకకు చేర్చింది. వైద్య నిపుణులు వారిని పరీక్షిస్తున్నారు.

"జెమిని—6"కన్నా నిర్ణీతస్థలానికి—మరింత చేరువగా దిగాలని బోర్మన్, లోవెల్ పట్టుబట్ట జూపారు. ఈ విషయంలో జెమిని—6, 7 రోదసీ నౌకల యాత్రికులు పందెం వేసుకొన్నారు.

సుదీర్ఘమైన ఈ 14 రోజుల అంతరిక్ష యాత్ర ఫలితంగా చంద్రమండలయాత్రా లక్ష్యంలో మరో విజయం సాధించటం జరిగింది. జెమిని—6, 7 రోదసీ నౌకల సమాగమం కూడా మహత్తర విజయంగానే పరిగణించాలి.

—:o:—

బంగారం ఓండ్లకు విరాళాలు

మొత్తం 4289 కిలోగ్రాముల వసూలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 18 : నేటి ముగింపు సమయానికి బంగారు బాండ్లకై మొత్తం 4289 కిలోగ్రాముల బంగారం విరాళాలుగా వసూలయింది.

జాతీయ రక్షణ బుణములకు ఇంతవరకు 14.27 కోట్ల రూపాయలు వసూలయింది.

—:o:—

కూచిపూడి సిద్ధేంద్ర కళాక్షేత్రవార్షికోత్సవాలు

కూచిపూడి, డిసెంబర్ 18 : కూచిపూడి సిద్ధేంద్ర కళాక్షేత్ర వార్షికోత్సవాలు ఈ నెల 21వ తేదీ ఉదయం నుది గంటలకు జరుగుతాయి. ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ డైరెక్టరు శ్రీ ఎమ్. వి. రాజగోపాల్ ఉత్సవాలను ప్రారంభిస్తారు.

ప్రముఖ నటీనటులు నర్తకులు భువనేశ్వరి సోదరీమణులు, ఈ సందర్భంలో నృత్య ప్రదర్శన యిస్తారు.



ముఖ్యమంత్రి శ్రీ రామ బ్రహ్మానందరెడ్డి 56 వ జన్మదిన అభినందన గ్రంథాన్ని ప్రధాని శాస్త్రి ఈ నెల 11 వ తేదీన హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. రెవిన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి, ప్రధాని, ముఖ్యమంత్రి చిత్రంలో వున్నారు.

ఎట్టి ఒత్తిడికి లొంగబోము

ప్రధాని శ్రీ శాస్త్రి స్పష్టీకరణ

అల్లాహాబాద్, డిసెంబర్ 19 : భూభాగాలు వదులుకోవలసిందేనని ఎట్టి ఒత్తిడికి భారత్ తలఒగ్గబోదని ప్రధాని శ్రీ శాస్త్రి నిన్న ఇక్కడ ప్రకటించారు.

ఉపాధ్యాయుల సభలో ప్రసంగిస్తూ, "మన భూభాగంలో ఒక్క అంగుళంమేర అయినా వదులుకోరాదని మేము దృఢంగా నిర్ణయించుకొన్నాము. ఇది మన ప్రజాసంకల్పం. దేన్నైనా సరే మనం మన ప్రాదేశిక సమగ్రతను కాపాడుకోవలసి ఉన్నది. పాకిస్తాన్‌తో సర్దుబాటు మనం సంసిద్ధమే. కాని మన భూభాగాన్ని ఇతరులవరం కానియబోము" అని ఆయన అన్నారు.

మన భూభాగాన్ని ధారాదత్తం చేయవలసిరావటంతో శాంతిని సాధించగలమని ఆయన అన్నారు.

—:o:—

బక్సరాజ్యసమితి, డిసెంబరు 19 : పాకిస్తాన్ నిరసనలపరిధిపై భారత్ విమానాల అతిక్రమణలు జరిపిన్నంగా కొన్ని సాగులు న్నట్లు పాకిస్తాన్ నిన్న ఆరోపించింది.

రు. 2 కోట్ల విత్తనాలకై కేంద్రానికి విజ్ఞప్తి

రెవిన్యూమంత్రి వెల్లడి: రిజర్వుబ్యాంకునుంచి ఆరు కోట్లు ఋణం పొందేందుకు కూడా యత్నం

రాజమండ్రి, డిసెంబరు 19—రాష్ట్రంలోని పెద్దకు ప్రాంతాలలో అనావృష్టివల్ల ఏర్పడిన క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొనేందుకు కేంద్రమంచి రెండుకోట్ల రూపాయల విలువగల విత్తనాలు, లిజర్వు బ్యాంకునుంచి ఆరుకోట్ల రూపాయల ఋణం పొందేందుకు పంపబడిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది.

ఇక్కడకు 10 మైళ్ల దూరంలో ఫుట్టి రాజమహేంద్రవరం పట్టణ నిన్న జరిగిన సభలో రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ పై విషయం చెప్పారు. ప్రత్యేక కమ్ము రెవిన్యూ నిజయోగాలను ప్రభుత్వం అప్పుడే రూపొందించడం జరిగిందన్నారు.

తమ ప్రాంతాలలో రెడ్డిపన్నను సంబంధించిన వ్యవహారాలు పరిష్కరించే అధికారం అన్ని జిల్లాల కలెక్టర్లకు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు.

ఆంధ్ర ప్రాంతంలో మూడు తాలూకాలు జిల్లాలోని ధాన్యం విస్తారంగా పండే ప్రాంతాలు మన పిదాని అవసరమైతే తప్ప కొనడం 'దురదృష్టకరమని' ఆయన అన్నారు.

అయితే భయాందోళనలను వ్యాప్తి చేయడం వల్ల ప్రయోజనంలేదు, అనావృష్టివల్ల నష్టపోయిన ప్రాంతాలలో ప్రజల ఇబ్బందులు తొలగించేందుకు తీసుకున్న చర్యలూ కుంటుపడ్డంగా అయిన జరుగుతుందని ఆయన చెప్పారు. అధికారులు అన్ని విధాల తోడ్పడ వలసిందిగా ఆయన పంచాయతీ సమితులను విజ్ఞప్తి చేశారు.

అత్తవారింట్లో ప్రధాని

మీర్జాపూర్, డిసెంబర్ 18 : అత్తవారింటికి అల్లుడొస్తే ఆ మర్యాదలా వేరుగా చేయకపోవడం ఆచారమేకదా నిన్న మీర్జాపూర్ అలాంటి వెచ్చని వేడుకనుచూసింది. ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ మామగారి ఇంటికి గతరాత్రి వచ్చారు. అమ్మమామవారు దీపాలతోరణాలు, గుమ్మాలు మామిడాకుల తోరణాలు కట్టి ఆయనకు స్వాగతం పెట్టింది.

అంతకుముందు శ్రీ శాస్త్రి తన అత్తగారి జ్ఞాపకార్థం పోలీసు మామిడి పార్కులో వో లైబ్రరి నిర్మించి ప్రారంభించారు.

అంగుళంభూభాగమైనా భారత్ వదులుకోదు

ప్రధాని శాస్త్రి స్పష్టీకరణ

గ్రేటర్‌ఘర్, డిసెంబరు 18 : తన భూభాగంలో అంగుళం మేర అయినా బలప్రయోగం ద్వారా ఆక్రమణజరగడానికి భారత్ అనుమతించబోదని మనం పాకిస్తాన్ పూర్తిగా అనుమానపడ చేసుకోవాలని ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి నేడిక్కడ హెచ్చరించారు. వారు మరొక పర్యాయం దాడిచేసి సాహసం చేస్తే, వారికి తీస్తామని పల్లధ్యాలయిన ప్రధాని ప్రకటించారు.

ఇక్కడకు బ్రహ్మాండమైన బహిరంగ సభలో ప్రధాని ప్రసంగిస్తూ, పై విధంగా అన్నారు. భారత్—పాకిస్తాన్ పోరాటం అంతటిలో మొదటిసారిగా ఇక్కడ మన్నన ప్రధానమంత్రికి ప్రతాప్‌గఢ్ సమావేశాలు ప్రజలు ఘనస్వాగతం ఇచ్చారు.

దేశం ఇప్పుడు క్లిష్టస్థితిలో వున్నదని, రష్యా ఏమిటరుగుతుందో ఎవరికీ తెలియదని, అందువల్ల ఎటువంటి సవాలునైనా ఎదుర్కొనేంతటి ప్రజలు అప్రమత్తులై వుండాలని ప్రధానమంత్రి అన్నారు.

ఇటీవల భారత్—చైనా పోరాటంలో ప్రదర్శించిన జాతీయ సమైక్యత, సంఘీభావాన్ని ప్రజలు పరిరక్షించాలని ఆయన కోరుతూ, దేశంయొక్క భద్రతాసామర్థ్యం జాతీయ సమైక్యత, సంఘీభావంపై ఆధారపడివున్నదన్నారు.

"మనం సమైక్యతతోవుంటే, మనం కష్టించి సంపాదించుకొన్న స్వాతంత్ర్యాన్ని కాపాడుకోగల ధైర్యం మనకి వుంటుంది. ఒకవేళ ఎవరైనా సవాలుచేయబూనితే వారికి తగిన సమాధానం చెబుతాం" అన్నారు శాస్త్రి.

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తాను శాంతియుత పరిస్థితులలో జీవించి, దారిద్ర్యం, నిరుద్యోగ్యత, నిరుద్యోగ బాధలను నిర్మూలించగలమని భారత్ భావించింది. అయితే వల్లనే అభివృద్ధి కార్యక్రమాలు నిర్లక్ష్యానికి అవ్యవస్థకు దారితీసింది. ఈ విషయంలో గత 15 సంవత్సరాలలో కొంత అభివృద్ధి సాధించాం. మన ప్రగతి అంత గొప్పది కాకపోయినా, గత 200 ఏండ్ల బ్రిటిష్ పాలనలో ఈ మాత్రమయినా ప్రగతి జరగడం సాధించలేము అని ఆయన చెప్పారు.

ఇతరదేశానికిచెందిన అంగుళం భూభాగం కూడా భారత్ కోల్పోయి ఆయన ప్రయత్నాలు, ఇటీవలివరకు భారత్‌లో అంతర్యుద్ధం సంభవిస్తున్న పాకిస్తాన్ కూడా ప్రగతిని సాధించలేదని భారత్ అభిప్రాయపడింది, అయితే మన స్వాతంత్ర్య ప్రగతిని సాధించడానికి బలం, సమర్థత విధానాన్ని అనుసరించడం తోడుపడి మన, పాకిస్తాన్ తమ అభివృద్ధిచేయగలమని భావిస్తున్నారు. ప్రజాభిప్రాయ ప్రకటన చేస్తున్నట్లు శ్రీ శాస్త్రి అన్నారు.

సైగాన్‌లో కర్ఫ్యూ హెచ్చింపు

అమెరికన్లు ఎవరికీ అనుకూలంగా మరి కాలేదు అని జరాలకు అనేక ప్రయత్నంలో కాబ్రియలో ఇప్పటికీ మరియొక రాజకీయ

శాంతి ప్రతిపాదన వార్తలపై హనోయ్ ప్రభుత్వ ఖండన

హనోయ్ శాంతిచర్చలను సూచిస్తున్నట్లు "అమెరికా శాంతి శాఖ ప్రచారం చేస్తున్న" వార్తలను ఉత్తర వియత్నాం ప్రభుత్వం ఖండించింది.

గత మే నెలలోనే ఉత్తర వియత్నాం నాయకులు, భూటాన్ ప్రధాని తమ యోచనలను పత్రికా ఇచ్చిన సమావేశాలు అనేక పరోక్షంగా మొదట్లో అన్నదాన్ని ఉత్తర వియత్నాం ప్రభుత్వ వార్తాసంస్థ ఖండించింది.

కొనసాగుతున్న యుద్ధం

ఇదిలా వుండగా ఆగ్నేయ ఆసియాలో, ఆఫ్రికాలో వామపక్ష ప్రభుత్వాల మధ్యలో పరస్పర సహకారం అనేదే ప్రధాన సమస్యగా ఉపయోగపడుతుందని శ్రీ ప్రకాశ్ నారాయణ్ అన్నారు.

ఆ వారంలో సూత్రాలు దిగువ విధంగా ఉన్నాయి :

(1) శాంతి, స్వాతంత్ర్యం, సార్వభౌమత్వం, సమైక్యత, ప్రాదేశిక సమగ్రత అనే పంచశీల సూత్రాలు ప్రజల మధ్యలో సర్వత్రా గుర్తించాలి. పంచశీలలో సూచించిన విధంగా కొన్ని స్థానిక సమస్యలన్నిటిని అధిగమించాలి. (2) శాంతియుతంగా పంచశీల పరిష్కరణ జరగేటట్లు జేసేవి ఎన్నదగినవి ఎక్కువగా అవసరాలు అవుతాయి. (3) జాతీయ విలువలు వ్యవహారాలను, జాతీయ సమాజోద్యమాలను సర్వులు కార్యక్రమాలకు అనుగుణంగా ఆ రోజు ప్రజలే నిర్ణయించుకోవాలి. (4) ఎవరి దోషం లేకుండా శాంతియుతంగా పంచశీల ప్రతిపాదన జరగాలి.

శాంతి చర్చలకు యత్నించాలని అమెరికా దృఢ సంకల్పం

వాషింగ్టన్ : వియత్నాం యుద్ధంలో అమెరికా, బ్రిటన్ పథకాలను ఉత్తర వియత్నాం తిరస్కరించినట్లు, హనోయ్ శాంతి ప్రతిపాదనలు పరిశీలించి చేపట్టిన సమస్యలు, అమెరికా విదేశాంగశాఖ అధికారులు పేర్కొన్నారు.

నిరాశాజనకంగా జరుగుతున్న ఈ శాంతి చర్చలను ఒక అదనపు ప్రతిపాదన పెట్టడంలో అధికారులు నిరాశపడకపోయారు. అయితే ఈ చర్చలను భంగం జరిగే పరిస్థితి ఏర్పడింది. సర్వులు అంగీకరించి రాబడి హనోయ్ ప్రభుత్వాన్ని వెనక్కి పిలవడం తప్పనిసరి అయినట్లు కనిపిస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీబోర్డు

టెండరు నోటీసు

స్పెసిఫికేషన్ నెం C. 187/B/65

కూడా గల స్టేజీ ఇన్ 27—7½" స్టీలు 30/5 బుష్టం ఇ. సి. టి., 25 స్టీలు, పర్యాయం కల్గి వెయ్యి కిలోగ్రాముల కొరకు టెండర్లు పిలవబడ్డాయి. టెండర్ ఫారాలు (వర్కు) కిర్యాక్షన్, డివిజన, కైదరాబాద్, హైదరాబాద్—4 నందు వారి ఆఫీసులకు 20—1—1966 తేదీ సా. 3 గంటలకు అందుకోవలసియున్నది. పైన తెలిపిన టెండర్లు మరుసటి రోజున 20—1—1966 తేదీ సా. 3—30 గంటలకు అప్పట్లో హాజరగు టెండర్లు దాఖలుకు దగిన టెండర్ బాక్సులో "30/5 బుష్టం ఇ.సి.టి. 25 స్టీలు టెండరు" అని వ్రాయవలెను.

క్ర. నెం.	వస్తువు పేరు మరి వివరాలు	పరిమాణం	టెండరు పారమ్ము	టెండర్లు అందుకొనే ఆఖరు తేది	టెండర్లు తెరచు తేది
1.	30/5 బుష్టం ఇ. సి. టి. క్రేజ్ 27—7½" స్టీలు పర్యాయం కల్గి వుండేటట్లు	1000 కి. గ్రా.	రూ. 20 సాధారణ పన్ను 2½%	20—1—66 సా. 3—0 గంటలకు	20—1—66 సా. 3—30 గంటలకు

పైన తెలిపిన వస్తువులు, పైన తెలిపిన స్పెసిఫికేషనులకు 25 ఇంచెస్, (వర్కు) కిర్యాక్షన్ డివిజన, కైదరాబాద్, హైదరాబాద్—4 వారి ద్వారా 25—12—1965 నుండి 19—1—1966 వరకు పని దినములలోపల పొందవచ్చును. ఒక్కొక్క టెండరు వెల్లు ఖరీదు క్రింద తెల్పబడ్డదాన్నిబట్టి ఒక్కొక్కటి 20—40లకు హామీదారుగా ఇంజినీర్ (వి. ఎల్. సి.) కడపగల పేరున డ్రాఫ్ట్ డిమాండు డ్రాఫ్టును టెండరు ఫారమును అప్పగించిన జతపరిచి పంపవలెను. ఈ డ్రాఫ్ట్ డిమాండు డ్రాఫ్ట్ రుజు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో చెల్లింపబడునట్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు లేక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేక వారి బ్రాంచి నందు లేక యే షెడ్యూల్డ్ బ్యాంకు నందు గాని చేసి యుండవలెను. టెండరు స్వీకరించినవారై పనులు జరుపుచున్నారో వారు పైన తెలిపిన డిమాండు డ్రాఫ్ట్ బదులుగా దాని యథార్థపు విలువకొరకు ఎర్నెస్ట్ మనీగా పంపవలెను. ఈ విధముగా పంపిన ఎర్నెస్ట్ మనీ టెండరు పత్రికలో పేర్కొనబడిన తేదీ నుండి 3 నెలల వరకు చెల్లుబాటు అగునట్లు వుండవలెను. టెండరు పత్రికలో పేర్కొనబడిన తేదీ నుండి 3 నెలల వరకు టెండరు చెల్లుబాటు అగునట్లు వుండవలెను. టెండరు పత్రికలో పేర్కొనబడిన తేదీ నుండి 3 నెలల వరకు టెండరు చెల్లుబాటు అగునట్లు వుండవలెను. టెండరు పత్రికలో పేర్కొనబడిన తేదీ నుండి 3 నెలల వరకు టెండరు చెల్లుబాటు అగునట్లు వుండవలెను. ఈ విధముగా టెండరు పత్రికలో పేర్కొనబడిన తేదీ నుండి 3 నెలల వరకు టెండరు చెల్లుబాటు అగునట్లు వుండవలెను. అర్హతగల అందిన టెండర్లు సరియైన పత్రికలో కలిగి వుండి టెండర్లు సెంటరు నిరాకరించబడును.

టెలి : "ELECTRON"
టెలి: 34903

(సం) పి. లిమ్మయ్య,
చీఫ్ ఇంజినీర్, (వర్కు).

203 /P.W.D కిర్యాక్షన్ డివిజన, కైదరాబాద్, హైదరాబాద్—4.

యూనిట్లు మీకు





మీరు యూనిట్ ట్రస్టులో పెట్టుబడి పెడ్తే మీకు మంచి లాభాలు వస్తాయి. క్రితం సంవత్సరం పెట్టుబడిదారులు రూ. 1000/- వరకు 6.1% లాభపడి పన్నులేని మొత్తాన్ని సంపాదించారు; మీ మూలధనం భద్రంగా ఉంటుంది. ఇంకా ఏమి కావాలి; యూనిట్లు మీ సొమ్మును ఒకే స్థలంలో మూటపెట్టి ఉంచవు. వాటిని మీరు సులభంగా నగదుగా మార్చుకొనవచ్చును

యూనిట్ ట్రస్టు మీ సొమ్మును వివిధ పరిశ్రమలలో పెట్టుబడిగా పెడ్తుంది. ఈ విధంగా మీ సొమ్ము, దేశ ఉత్పత్తిని పెంచి, ఆదాయం చేసి, పరిశ్రమలు అభివృద్ధి చెందడానికి తోడ్పడుతుంది.

మీ సొమ్ములో కొంత భాగాన్ని యూనిట్ ట్రస్టు, రకరక పరిశ్రమలలో, పెట్టుబడిగా పెడ్తుంది. కాబట్టి మీ యూనిట్లు జాతీయ రక్షణకు కూడా ఉపకరిస్తాయి.

యూనిట్లు దేశం మొత్తంలో ఉన్న 4000 పెద్ద పెద్ద బ్యాంకు కార్యాలయాలన్నిట్లలోను, రిజిస్ట్రారు స్థానిక బోర్డ్ వద్దను లభిస్తాయి ఒక యూనిట్ విలువ రూ. 10/-. మీరు వాటిని రూ. 10/- బ్లాకులలో కొనండి. యూనిట్లయొక్క అమ్మకపు వెల, తిరిగి వాటిని కొనే ధర, ప్రతిరోజు ట్రస్టువేత ప్రకటింపబడుతుంది.

ఉత్తమమైన దానిలో పెట్టుబడి పెట్టండి

యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా

హెడ్ ఆఫీసు: బొంబాయి : వాంఖాడే టైర్ బిల్డింగ్, 45, వీర్ నారిమన్ రోడ్, పోస్టు బాక్సు నెం. 2000
ప్రాంతాఫీసులు : కలకత్తా : సిండికేట్ బ్యాంకు అండ్ ఇండియా (ఎనెక్స్) 13, నేతాజీ సుభాష్ రోడ్, పోస్టు బాక్సు నెం. 552
మద్రాసు : సిండికేట్ బ్యాంకు బిల్డింగ్, పోస్టు బాక్సు నెం. 111, నార్త్ వీర్ రోడ్

DA 65-498

జనాభా పెరుగుదల అరికట్టకపోతే ఇక్కట్లు

కుటుంబ నియంత్రణ వారోత్సవాలను ప్రారంభిస్తూ గవర్నర్ హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, డిసెంబర్ 19 :

మనదేశంలో జనాభా పెరుగుదలను అరికట్టకపోతే, ముందు ముందు ఎన్నో యిక్కట్లులకు గురికావలసి వస్తుందనీ, అందువల్ల కుటుంబనియంత్రణను సరిగా అమలుజరపడం పట్ల శ్రద్ధవహించాలనీ గవర్నరు సాయంకాలం ఇక్కడ ఎన్జిబిషన్ క్లబ్‌లో కుటుంబనియంత్రణ వారోత్సవాలను ప్రారంభిస్తూ ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ శ్రీ పట్టంతానుపిళ్లై ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

ఈ సమావేశంలో ఆర్థిక మంత్రి డాక్టర్ వీం చన్నారెడ్డి లక్ష్యాలు వివరించారు.

జనాభా పెరుగుదల ప్రస్తుత ఆదాయాన్ని కొండాడు అవరోధంగా ఉన్నదని గవర్నర్ అన్నారు

ప్రస్తుత ఆర్థిక పరిస్థితిలో దేశ రక్షణకు ఆ ఎక్కువ అధికంగా అవసరం వున్నందున కుటుంబనియంత్రణవల్ల దేశరక్షణ కృషి దెబ్బతింటుందన్న భావం కొంతమందిలో విద్యావంతులలో ఉన్నదంటూ శ్రీ తాపసిపిళ్లై ఇలా అన్నారు 'ఆహార ఉత్పత్తి దృష్ట్యా' నేనీ అభిప్రాయంతో ఏకీభవించను. జనాభా పెరుగుదలవల్ల సంపన్న ప్రజానీకం పలితాలు దెబ్బతిన్నాయి, ఆహార అవసరాలను దేశం తీర్చుకోలేకపోతోంది ఈ క్లిష్ట పరిస్థితిని అధిగమించడంలో కుటుంబ నియంత్రణ పాత్రను ప్రజలు గుర్తించాలి."

"పట్టణ ప్రాంతాలవారితోపాటు గ్రామీణ ప్రాంతాలవారిలో కూడా కుటుంబనియంత్రణ ప్రాముఖ్యాన్ని వివరించవలసిన అవసరం ఉన్నది. ఇప్పటికీ సంతృప్తి కరమైన ఫలితాలు కలగలేదు. అందువల్ల లోపం ఎక్కడఉందో తెలుసుకొని, దీనికి సంబంధించిన ఉద్యోగులు మెలకువతో వ్యవహరించాలి బహుశా మన దృష్టిని ఈ కృషిపై కేంద్రీకరించకపోవడంవల్లనుకావచ్చు. చేస్తేనంత త్వరగా ఫలితాలు బాగుంటాయనే అనుకుంటాను"

డాక్టర్ చెన్నారెడ్డి మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినంతవరకూ ఈ కార్యక్రమం బాగానే అమలు జరుగుతున్నదన్నారు

చెన్నారెడ్డి సూచన

పంచాయతీ సమితులు గ్రామస్థులు [illegible] చూపారు కాబట్టి [illegible] బాధ్యత [illegible] స్వీకరించవలసి ఉన్నదన్నారు

శ్రీమతి ప్రేమలతగుప్తా నాయకత్వంలో రాష్ట్ర కుటుంబనియంత్రణ సంఘం మంచి కృషిచేస్తున్నదంటూ, ప్రభుత్వం ఇందుకు సర్వవిధాలా తోడ్పడగుదన్నారు.

ప్రజారోగ్య శాఖ డైరెక్టరు శ్రీ గులాం అహ్మద్ తమ స్వాగతం చెబుతూ, కుటుంబ నియంత్రణ కార్యక్రమాలను వివరించారు.

పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి శ్రీ ఎ. కృష్ణస్వామి అయ్యంగార్, శ్రీమతి ప్రేమలతా గుప్తా, రాష్ట్ర సాంఘిక సంక్షేమ బోర్డు అధ్యక్షురాలు శ్రీమతి ఎ శ్యామలాదేవికూడా మాట్లాడారు

రాష్ట్ర కుటుంబనియంత్రణ సంఘ కార్యదర్శి శ్రీ వి తి సలోచనా పరోత్తమరెడ్డి వందన సమర్పణచేశారు

వెనుకబడిన కులాల జాబితాల సవరణ

జనవరికి రాష్ట్రం సూచనలు: శ్రీమతి సదాలక్ష్మి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబర్ 18 : సమిత రంగా దర్యాప్తు జరిపిన తర్వాత, వెనుకబడిన తరగతుల కులాల జాబితాల సవరణను, ప్రస్తుతం ఉన్న జాబితాలలోని అస్పష్టతలను తొలగించటానికి, రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి తన సూచనలను 1966 జనవరి మధ్య కాలం నాటికి పంపించనున్నది.

ప్రస్తుతం జాబితాల్లో ఉన్న వారందరికీ, రాజ్యాంగం ప్రకారం 1970 వరకూ రక్షణ లభిస్తుంది. అయితే ప్రస్తుత జాబితాల్లోని అస్పష్టతలను తొలగించటానికి, జాబితాలను సవరించాలని కేంద్రం కొంత కాలంగా ఆలోచిస్తున్నది. తత్ఫలితంగా ఒక సంఘం ఏర్పడటమూ జరిగింది.

ఈ సంఘం నివేదికను, ఇటీవల ఢిల్లీలో జరిగిన వివిధ రాష్ట్రాల సామాజిక సంక్షేమ శాఖా మంత్రుల సమావేశం స్థూలంగా చర్చించింది.

పత్రికా విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ రాష్ట్ర సమాజ సంక్షేమ శాఖా మంత్రి శ్రీమతి టి. ఎస్. సదాలక్ష్మి పై విషయాలు వెల్లడించారు.

ఆంధ్ర ప్రాంతంలో ఏ నాడులు, ఏ కులవారు, సుగాలీలు వెనుకబడిన తెగల వారుగా గుర్తించబడ్డారని, తెలంగాణాలో పరిస్థితి అది కాదని ఆమె అన్నారు. ఈ ప్రాంతాలు విభేదాలు తొలగించ వలసి ఉన్నా, రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రాన్ని మాత్రం తటస్థంగా నిష్పక్షపాతంగా కోరాలన్నారు.

ఢిల్లీ, సమావేశం, ఈ విభేదాలు తొలగి పోవాలని ఏకగ్రీవంగా అంగీకరించిందని శ్రీమతి సదాలక్ష్మి చెప్పారు.

జాబితాల్లో అవసరమైన మార్పులు చేసేందుకు, రాజ్యాంగ పార్లమెంటు సమావేశంలో బిల్లు ప్రవేశ పెట్టేందుకు పిలుగా, రాష్ట్ర ప్రభుత్వాలు, వచ్చే నెల మధ్య కాలానికి తమ సిఫార్సులు పంపాలని కూడా సమావేశం అంగీకరించింది.

ఈ సందర్భంలో, హరిజన, గిరిజన శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యుల అభిప్రాయాలను తెలుసుకునేందుకు, రాష్ట్రంలోని అన్ని జిల్లాలనూ పర్యటించాలని తాము ఆలోచిస్తున్నామని మంత్రి చెప్పారు.

నూలును కూడా వెనుకబడిన కులాల చేర్చాలని ఢిల్లీ సమావేశంలో ప్రతిపాదించబడిందనీ, ఆ ప్రతిపాదనను తాము అంగీకరించలేదనీ ఆమె అన్నారు.

ప్రణాళిక క్రింద, హరిజనులకు 15 శాతం కేటాయించటం సంతృప్తికరంగా లేదని ఆమె అన్నారు.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

ఎనిమేర విజయవాడ డివిజన్‌లోగల తాడేపల్లి ట్రాన్సిట్ షెడ్‌వద్ద నరుకుల ట్రాన్సిట్ షెడ్ పనిని, ఎగుమతి, దిగుమతి మరియు ఇతర పనులకు కాంట్రాక్టుచేయటం.

పై కాంట్రాక్టు తేది 11-2-1966 నుండి 10-2-1969వరకు 3సంవత్సరములు చేయటకు నిర్ణీతఫారం లో సీలుచేసిన టెండరు కోరబడుచున్నవి టెండరుయొక్క నిర్ణీత ఫారము మరియు ఇతర షరతులు పనిగైరాలకు రూ. 10లు (అనగా పరిస్థితులలోను తిరిగి ఇవ్వబడని) డివిజనల్ సీనియర్ మెటీరియల్ మేనేజర్, దక్షిణ రైల్వే, విజయవాడ వారివద్ద చెల్లించి, డివిజనల్ సూపరింటెండెంట్ (కమర్షియల్), దక్షిణరైల్వే, విజయవాడ గారివారి అనుమతి పరిశీలనకు సమర్పించవలెను పాల్గొనదలచిన పనివారు డివిజనల్ సీనియర్ మెటీరియల్ మేనేజర్‌కు ఇవ్వవలసిన చెల్లింపులు [illegible]

1) టెండరు ఫారంలు జారీచేయుటకు ఆఖరు తేది 22-1-1966 మధ్యాహ్నం 3 గంటలు

2) ధరావతు రూ. 9,000 లు డివిజనల్ సీనియర్ మెటీరియల్ మేనేజరు—1వారికి చెల్లించుటకు ఆఖరు తేది 27-1-1966 మధ్యాహ్నం 12 గంటలు

3) టెండర్లు తెరవబడుట ఆఖరు తేది. 29-1-1966 మధ్యాహ్నం 12 గంటలు.

4) టెండర్లు తెరవు తేది మరియు సమయము 29-1-1966 తేది మధ్యాహ్నం 3 గంటలు

విజయవాడ, 18-12-65 | డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంట్.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd by S Radhakrishna at the Andhra Patrika Press, Gandhi Nagar Vijayawada-3, Editor S Sambhu Prasad, Phone Vijayawada 2667, 0662

న్యూఢిల్లీలో ఈ నెల 13వ తేదిన బొకారో ఉక్కుకర్మాగారం ప్రాజెక్టు నిపేరిటను సోవియట్ రాయబారి శ్రీ వెనిడిక్టోవ్ కేంద్రపరిశ్రమలమంత్రి శ్రీనీలం సంజీవరెడ్డికి సమర్పిస్తున్నదృశ్యం.

* * క్రీడారంగం * *

బాడ్మింటన్

జాతీయ పోటీ ఫైనల్స్ ఫలితాలు

సనెకర్; మీనాషాల గెలుపు

బొంబాయి, డిసెంబరు 19 : ఇక్కడ జరిగిన 30వ జాతీయ బాల్‌బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలో తుది ఫలితాలు యిలా వున్నాయి:

ఎస్. ఎమ్. సనెకర్ (మహారాష్ట్ర) రైల్వే క్రీడాకారుడు దీపూఘోష్‌ను సింగిల్స్ ఫైనల్స్‌లో వోడించి ఛాంపియన్‌షిప్ నిల్పుకున్నాడు. (15—7, 15—5), స్త్రీల (జూనియర్) సింగిల్స్ ఫైనల్స్‌లో జెస్సీ ఫిలిప్ (కేరళ) గ్రేసమోర్ (రాజస్థాన్)పై వోడించి జూనియర్ గర్ల్స్ ఛాంపియన్‌షిప్ నిలుపుకున్నది.

స్త్రీల సింగిల్స్ ఫైనల్స్‌లో మీనాషా (రైల్వే) పరోబీ అప్టే (రైల్వే)పై (11—4, 11—7)తో వోడించింది. మీనాషా, పరోజీలు మహారాష్ట్రకు చెందిన అతుల కార్విక్, శోభామూర్తిలను వోడించి డబుల్స్ చూపుగెల్చారు.

జూనియర్ (బాలుర) పోటీలో గౌతమ్ తాక్కర్ (మహారాష్ట్ర) ఆంధ్రకు చెందిన మహబూబ్ అలీని వోడించి ఫైనల్స్ చూపు గెల్చాడు.

పురుషుల డబుల్స్

దీపూఘోష్, లోపెజ్‌ఘోష్ (రైల్వే)లు సురేష్ గోయల్, చంద్రకాంత్ దియోరాస్‌ల నిరుపుర్తీ వోడించారు.

గుడివాడలో ఖో ఖో-పోటీలు

గుడివాడ, డిసెంబరు—18; గుడివాడ టవున్ ఖో—ఖో సంఘంవారు గుడివాడ టవున్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ వారి సహకారంతో ద్వితీయ ఆంధ్ర రాష్ట్ర ఖో—ఖో టోర్నమెంట్సు జనవరి 8, 9, తేదీలలో గుడివాడ శ్రీ పొట్టి శ్రీరాములు మునిసిపల్ హైయర్ సెకండరీ స్కూలు గ్రౌండ్సులో జరుపుటకు నిర్ణయించినారు పోటీలు పురుషులకు, స్త్రీలకు కూడా గలవు రెండు లింగాల కప్పులు విన్నర్సుకు, రన్నర్సుకు వ్యక్తిగత బహుమతులు మరియునాలుగు ప్రత్యేక బహుమతులు గలవు. ఎంట్రీలకు గడువు 31—12—65 వరకూ వున్నది. వివరాలు సంఘం ఆర్గనైజర్‌కు వ్రాసి తెలుసుకోవచ్చును.

విజయవాడలో వెయిట్ లిఫ్టింగ్ పోటీలు

అమెచ్యూర్ సంఘం చే ఈ నెల 26న ఏర్పాటు

విజయవాడ, డిసెంబరు—18: 18వ ఆంధ్ర రాష్ట్ర వెయిట్‌లిఫ్టింగ్ మరియు శరీర సౌష్టవ పోటీలు, విజయవాడలో తి 26—12—65వతేదీన వెయిట్ లిఫ్టింగ్ సంఘ ఆధ్వర్యమున జరుగనున్నవి.

ఈ పోటీలో విజయము పొందిన పోటీదారులు 19 జనవరి 1966, నుండి బెంగుళూరులో జరుగు,జాతీయ వైయిట్ లిఫ్టింగ్ పోటీలకు, ఆంధ్రప్రతినిధులుగా పంపబడుదురు. జాతీయ పోటీలు ముందుకు జరిపిన కారణముగా జనవరి 14, 15 తేదీలలో సామర్లకోటలో జరుపుటకు నిర్ణయించబడిన ఆంధ్ర పోటీలు డిసెంబరు, 26న, విజయవాడలోనే జరుపుటకు నిర్ణయించబడినట్లు ఆంధ్ర అమెచ్యూర్ వెయిట్ లిఫ్టర్ల సంఘ కార్యదర్శి తెలుపుతున్నారు.

—:o:—

రాజాజీ సమర్థత

కృపలానీ ప్రశంస

మద్రాస్, డిసెంబరు 18 : 'రాజాజీ సమర్థత, గొప్పతనం పాలకులు గుర్తించలేదు. ఇది చాలా శోచనీయం' అని పార్లమెంటు సభ్యుడు శ్రీ జే. బి. కృపలానీ అభిప్రాయం ప్రకటించారు.

రాజాజీ 88వ జన్మదినోత్సవసభలో ప్రసంగిస్తూ, "శ్రీ రాజగోపాలాచారిని ప్రభుత్వం ఢిల్లీకి రప్పించి, అక్కడ వుండమని కోరి, ఆయన సలహాలను పాటిస్తే బాగుండేది" అని శ్రీ కృపలానీ అన్నారు.

"88 వ ఏట యిక ఆయనకు భారత ప్రధానమంత్రి అవుదామనే ఆశయం వుందని నేను అనుకోను" అని ఆయన చమత్కరించారు.

అమెరికాకు శ్రీ రాజగోపాలాచారి చేసిన శాంతియాత్రను ఆయన ప్రశంసించారు.

వ్యక్తిగతమైన శక్తిసామర్థ్యాలు, ఆదర్శ శీలంగల నాయకుడిగా ఆయన చేస్తున్న సేవ నిరుపమానమైనదని కృపలానీ అన్నారు.

ఈసందర్భంలో రేషనింగు విషయం ప్రస్తావించి, ప్రభుత్వం దీనిని యెలా అమలు చేయగలదా ? అని సందేహం ప్రకటించారు. ఉదాహరణకి ఒక్క అన్నానగరంలోనే, నాలుగు లక్షల దొంగ రేషన్ కార్డులు దొరికాయని ఆయన పేర్కొన్నారు. "నిజానికిగాంధిజీ రేషనింగ్‌ను ఖండించారు" అని శ్రీ కృపలానీ చెప్పారు.

ఆయన యింకా యిలా అన్నారు : "ప్రతీ విషయానికి ప్రజలను నిందించడం కూడా బాగులేదు. ఈ ప్రజలతోనేకదా గాంధిజీ స్వాతంత్ర్యాన్ని సంపాదించినది ?" అని ఆయన అన్నారు.

ఈ బహిరంగసభకు శ్రీ కె. సంతానమ్ అధ్యక్షతవహించారు.

శ్రీ ఎన్. జి. రంగా కూడా రాజాజీని ప్రశంసిస్తూ మాట్లాడారు.

పాక్-భారత్ ల మధ్య నిర్బంధితుల పరటాయింపు

—తూర్పు పాక్ సరిహద్దుల్లో

కలకత్తా, డిసెంబరు 18 : నేడు తూర్పు పాకిస్తాన్‌లో నిర్బంధంలోవున్న 950 మంది భారతజాతీయులు పశ్చిమబెంగాల్‌లో హరిదాస్‌పూర్ చాకీలోనికి పశ్చిమబెంగాల్‌లో ప్రవేశించారు. అదేసమయంలో 980 మంది పాకిస్తానీయులు తూర్పుపాక్‌కు అప్పగించబడ్డారు. వీరు బీనాపోల్ చాకీద్వారా వెళ్లారు. ఒప్పందం ప్రకారం ఈ పరటాయింపు జరిగింది.

మరోజట్టు భారత నిర్బంధితులు, పాక్ నిర్బంధితులు కూడా సోమవారం బదలాయింపబడతారు.

డిసెంబర్ 25 వ తేదీనుంచి 9 రోజుల పాటు కొన్ని ఎన్నికైన సరిహద్దు చాకీలవద్ద, నియమాలను కొంత సడలించి, నిర్బంధితులు వారి భారతజాతీయులు యిటూ, అలాంటి పాకిస్తానీయులు అటూ పోయే అవకాశాలు కల్పించుతారని, అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు. తూర్పుభారత్‌లో 14 వేలమంది పాకిస్తానీయులు యిలాంటి నిర్బంధమూ లేనివారు వున్నారు. తూర్పుపాక్‌లోని యిట్టి భారతీయులసంఖ్య మాత్రమే మాత్రమే.

—:o:—

అయూబ్ కరాచీ చేరిక

కరాచీ, డిసెంబర్ 19: అమెరికా, బ్రిటన్, పశ్చిమ జర్మనీలను సందర్శించిన పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నిన్నరాత్రి స్వదేశానికి తిరిగివచ్చారు.

దారిలో ఆయన అంకారాలోకూడా ఆగారు. పాక్ విదేశాంగమంత్రి భుట్టో కూడా ఆయనవెంట వచ్చారు.

కర్నూలు మాజీ ప్లానింగ్ అధికారికి మూడేళ్లు కఠిన శిక్ష

లంచం పుచ్చుకున్న నేరానికి

కర్నూలు, డిసెంబరు 18 : 1961 ఆగస్టు 3, 1961 సెప్టెంబరు 6 మధ్య కాలంలో అలవాటుగా లంచాలు పుచ్చుకొన్నాడనే నేరంపై, ఇదివరలో కర్నూలు పురపాలక సంఘం టవున్ ప్లానింగు ఆఫీసరుగా వున్న నజీర్ అహమద్ షరీఫ్‌కు, అవినీతి నిరోధక స్పెషల్ జడ్జి (కర్నూలు) శ్రీ నరసింహరాజు మూడేళ్ళు కఠినశిక్ష, 300 రూపాయల జుల్మానా విధించారు. జుల్మానా చెల్లించనిపక్షంలో, మరో మూడుమాసాల జైలు శిక్ష అనుభవించాలని కూడా పేర్కొన్నారు.

ప్రభుత్వాధికారులలో అవినీతిని అరికట్టేందుకు, నిందితుని తీవ్రంగా శిక్షించవలసిన అవసరం వున్నదని, అట్టి అవినీతి ప్రవృత్తిగల యితరులకు దుష్టప్రవృత్తులు మానే విధంగా భయం కల్గించేందుకు కూడా తీవ్రంగా శిక్షవిధించటం అవసరమనీ తమ తీర్పులో స్పెషల్‌జడ్జి శ్రీ నరసింహరాజు పేర్కొన్నారు.

ఈ కోర్టులో యింతకుపూర్వం నజీర్ అహమ్మద్‌పు విచారించి శిక్షవేయటం జరిగింది. దాని ఆ ప్రాసిక్యూషన్ అమోదించిన విధానం సవ్యంగాలేదని హైకోర్టు శిక్షను రద్దు చేసింది. దరిమిలా అవినీతి నిరోధకశాఖ పక్షమువిధానంలో తిరిగి యీ కేసును యీ కోర్టుముందుకు తీసికొనివచ్చింది.

శాంతి యోధుడు జనరల్ తిమ్మయ్య

— ప్రపంచ ప్రముఖుల జోహార్లు

బిన్నరాజ్యసమితి, డిసెంబర్ 18 : సైప్రస్‌లోని సమితి శాంతి దళాల ప్రధానాధికారి స్వర్గీయ జనరల్ కె.ఎస్. తిమ్మయ్యకు సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్, సైప్రస్, టర్కీ, గ్రీస్ విదేశాంగమంత్రులుజోహార్లు అర్పించారు

జనరల్ తిమ్మయ్య నిన్న ఉదయం నికోసియాలో హఠాత్తుగా మరణించారు.

జనరల్ తిమ్మయ్యపట్ల గౌరవసూచకంగా సమితి సర్వప్రతినిధిసభ నిముషంపేపు మౌనం పాటించింది.

సైప్రస్ అధ్యక్షుడు మకారియోస్ తిమ్మయ్య మృతికి సంతాపం తెలుపుతూ, సమితికి సైప్రస్‌కు భారతదేశానికి తీరని నష్టం అని అన్నారు. సమితి శాంతి సైన్యాధికారిగా ఆయన లక్ష్యశుద్ధితో, కార్యదక్షతతో, సమర్థవంతంగా తన విధులను నిర్వహించారని మకారియోస్ అన్నారు.

"మహత్తర శాంతి సైనికుడు" అని జనరల్ తిమ్మయ్యను సమితి కార్యదర్శి ఉథాంట్ అభివర్ణించారు.

సైప్రస్‌లోని సమితి బలాలకు ఆయన మృతివల్ల తీరనిలోటుఏర్పడిందనిఉథాంట్ అన్నారు

ఆయన సామర్థ్యం, విజ్ఞత, నిజాయితీ, అన్నిటికీమించి ఆయన మానవతా దృక్పథాన్ని ఉథాంట్ ప్రశంసించారు.

సైప్రస్ వివాదంలో ప్రత్యర్థి పక్షాలైన గ్రీస్, టర్కీ విదేశాంగమంత్రులు ఇద్దరు జనరల్ తిమ్మయ్యను మహోజ్వలంగా ప్రశంసించారు.

సైప్రస్‌లో సమితి శాంతిదళాలకు ఖర్చుకు విరాళాలు సమర్పించిన దేశాల తరపున ప్రసంగిస్తూ, "జనరల్ తిమ్మయ్య పరాక్రమవంతుడైన సైనికుడనీ, సమర్థుడైన పరిపాలకుడనీ, అత్యంత క్లిష్టమైన కార్యక్రమాన్ని నైపుణ్యంతోచక్కబరచారని" బ్రిటిష్ ప్రతినిధి సర్ రాబర్ట్ జాక్సన్ ప్రశంసించారు.

సానుభూతి తెలిపిన వారందరికీ భారత ప్రతినిధి శ్రీ జి. పార్థసారథి కృతజ్ఞత తెలిపారు. "జనరల్ తిమ్మయ్య గొప్ప సైనికుడేకాక, అత్యుత్తమ నాయకుడు, నిజాయితీపరుడు" అని శ్రీ పార్థసారథి అన్నారు.

అమెరికా ప్రతినిధి అర్థర్ గోల్డ్‌బర్గ్ ప్రసంగిస్తూ పరాక్రమవంతుడైన శాంతి సైనికుని మృతికి సంతాపం ప్రకటించారు.

స్వదేశానికి తిమ్మయ్య భౌతిక దేహాన్ని తెచ్చే ఏర్పాటు

జనరల్ తిమ్మయ్య భౌతిక దేహాన్ని సమాసంలో నేడు భారతదేశానికి తీసుకువస్తారు.

నిజలింగప్ప జోహార్లు

బెంగుళూరు : మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప నిన్నరాత్రి రేడియోలో ప్రసంగిస్తూ జనరల్ తిమ్మయ్యకు జోహార్లు అర్పించారు.

ఆయన తమ ప్రసంగంలో ఇలా అన్నారు:

జనరల్ తిమ్మయ్య మహోజ్వల యోధుడే కాక గొప్ప క్రీడాకారుడు.

కొంతకాలం క్రితం నేను ఆయనను కలుసుకొన్నప్పుడు మైసూరు రాష్ట్రంలో క్రీడల అభివృద్ధిని గురించి చర్చించాము.

సైనికుడుగా జనరల్ తిమ్మయ్య అపహాసుడైన వ్యక్తి.

కొరియాలో తటస్థ రాజ్యాలదళంలో రెడ్ క్రాస్ ప్రతినిధిగా పనిచేసిన శ్రీ దలజిత్‌సింగ్ జనరల్ తిమ్మయ్యకు జోహార్లు అర్పించారు.

మైసూరు ఉద్యోగుల ప్రవర్తన నిబంధన

చెల్లదని హైకోర్టు తీర్పు

బెంగుళూరు, డిసెంబర్ 18 : మైసూరు ప్రభుత్వోద్యోగులు ప్రవర్తనావళి (1957) లోని 7(1) నిబంధన రాజ్యాంగంలోని 19వ సూత్రానికి విరుద్ధంగా ఉన్నందున చెల్లదని మైసూరు హైకోర్టు నేడు తీర్పు చెప్పింది. మైసూరు ఎన్. జి. ఓ. ల సంఘం సభ్యులు అరుగురు దాఖలు చేసిన అర్జీని విచారించి ఈ తీర్పు ఇచ్చారు. ఈ అర్జీదారుల మీద ఈ నిబంధన ప్రకారం ట్యాక్సు కొనసాగించరాదని ఆదేశించారు. ప్రభుత్వ విధానాలను విమర్శించరాదని ఈ నిబంధనలో ఉంది.

వారు ఒక కరపత్రాన్ని ప్రచురించారు. దీనిని ప్రచురించినందుకు తగుచర్య ఎందుకు తీసుకొనరాదన్న నోటీసులను వారికి ప్రభుత్వం జారీచేసింది. దాని మీద వారి దావా వేశారు. రాజ్యాంగ రీత్యా ఉన్న హక్కులు హామీలు ప్రభుత్వోద్యోగులకు చెల్లనే వాదనను కోర్టు వారు నిరాకరిస్తూ ఈ సందర్భంలో మధ్యంతర తీర్పును ఉదహరించారు.

పుస్తకములు

తెలుగు హిందీ స్వయం శిక్ష : తిరిక పోతలో ఇతరులసహాయం లేకనే హిందీ అతి సులభంగా చదువుట, వ్రాయుట, మాట్లాడుట త్వరగా నేర్చుకొనవచ్చును. వెల 4.50. పోస్టుఖర్చు 0.85 జగన్నాథ్&కో, పి.బి. 1859, మద్రాసు-1.

సుగుణ మోటార్లు-పంపుసెట్లు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆమోదంకలవి. వి. డి. ఓ. ద్వారా లేక నగదుగా 3 హా. ప. నుండి 10 హా. ప. వరకు మీకు కావలసినవి పొందండి.



కడప, చిత్తూరు, అనంతపూర్‌లకు డీలర్లు:

శ్రీరామకృష్ణ కార్పొరేషన్

7, ఎర్రబాలుచెట్టివీధి, మద్రాసు-1.

ఫోన్: 22273.

"బ్లీడింగ్ మద్రాస్" వస్త్రములు ఎగుమతి

కొత్తగా చేరిన ఎగుమతిదార్ల కోటా ప్రకటన

* 'బ్లీడింగ్ మద్రాస్' వస్త్రములను యెగుమతి చేయుటకై కొత్తగా చేరిన ఎగుమతిదార్లకు తేదీ 6 డిసెంబరు 1965 నుండి కొంత పరిమితులకు లోబడిన కోటాలను జారీచేయుటకు భారత ప్రభుత్వమువారు తీర్మానించిరి.
* ఈ సీలింగ్ నందు కోటాలు క్రొత్తవారికి మాత్రమే మంజూరు చేయబడును ఈ కొత్త యెగుమతిదారులు మద్రాస్‌నందలి జాయింట్ చీఫ్ కంట్రోలర్ ఆఫ్ ఇంపోర్ట్స్ అండ్ ఎక్స్‌పోర్ట్స్ వారివద్దగాని లేక యితర రేవుల యందలి లైసెన్సింగ్ అధికారులవద్దగాని లెటర్స్ ఆఫ్ క్రెడిట్‌గల తమ స్థిరమైన కంట్రాక్టులకు చెందిన డాక్యుమెంట్లు దాఖలుచేస్తూ, తమ స్థిరమైన కంట్రాక్టులను రిజిస్టరు చేసికొనవలెను ఇట్టి రిజిస్ట్రేషన్ తరువాత, లైసెన్సు మంజూరుచేయు అధికారి, కొత్త ఎగుమతిదారులకు, తగిన కోటాలను జారీ చేయుదురు. వారు తమ కోటా సీలింగ్ అందుకొన్న వెంటనే, వారికి కోటాలు జారీఅపివేయబడును.
* "కొత్త ఎగుమతిదారుల కోటాల పద్ధతులక్రింద" తమ కోటాలను పూర్తిగా ఉపయోగించుకొన్న స్థిరమైన ఎగుమతిదారులు కూడా చేరి, అదనపు కోటాలు పొందుటకు అర్హతి గలదు.
* "బ్లీడింగ్ మద్రాస్" వస్త్రములను ఎగుమతి చేయుటకు కొత్తగా కోటాలకు దరఖాస్తు చేసుకొన్న ఎగుమతిదారుల కందరికీ ప్రస్తుతము అమలులోనున్న నిబంధనలైన సీలింగ్ ధరలు, సౌకర్యాలు కెక్కించుటకుముందు తనిఖీలు మరియు ఇతర నిబంధనలన్నియు పర్తించును.

భారత ప్రభుత్వ వాణిజ్యశాఖ, న్యూఢిల్లీ.

DA 65-581

చేనేత పరిశ్రమకునవ

అభివృద్ధి చెందిన విధానాలు: చేనేత పనివారి సహకార కేంద్రాలలోని చేనేత పనివారు అభివృద్ధిగాంచిన నేత పద్ధతులను అవలంబించి బట్టల తయారీలో మేలిమిని నైపుణ్యాన్ని వృద్ధిపరచి. ఇంకా ఎక్కువ పైకాన్ని సంపాదించవచ్చును సంవత్సరాల తరబడి పరిశోధనలు చేసి చేనేత పనివారి సహకార కేంద్రాల నేతుటలోను, రంగు వేయుటలోను నవీన విధానాలు కనుగొన్నాయి అడిగిన వెంటనే ఇవి మీకు ఉచితంగా లభిస్తాయి.

అఖిల భారత చేనేత బోర్డు

నేడే మీకు దగ్గరలోనున్న

చేనేత పనివారల సేవా కేంద్రము

అఖిల భారత చేనేత బోర్డు
20, ఆలివర్ రోడ్,
మైలాపూర్, మద్రాసు-4
పత్రికా సెంబర్ కాంచీపురంతో వ్రాయండి.

DA 65/230